కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : మంగళవారం 10 సెప్టెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 158, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## సుద్దగడ్డ వాగుకు శాశ్వత పరిష్కారం

**బుడమేరు ప్రాంత ఆక్రమణలపై చర్యలు తీసుకోవాల్సిందే**

**గొల్లప్రోలు పర్యటనలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**



కాకినాడ సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్): సుద్దగడ్డ వాగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. కాకినాడ జిల్లాలోని గొల్లప్రోలు మండలంలో పర్యటించిన పవన్. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ..మిగతా 2లో

## భారత్‌లో తొలి మంకీ పాక్స్

**ఢిల్లీలో ఒకరికి వ్యాధి లక్షణాలు కేంద్ర ఆరోగ్యశాఖ నిర్ధారణ**




2



## రైల్వే టర్మినల్స్ ప్రారంభోత్సవానికి మోడీ

**రైల్వే టర్మినల్స్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు సహకరించండి**

**సికింద్రాబాద్, చర్లపల్లి స్టేషన్ల అభివృద్ధి**

**సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ**

హైదరాబాద్ సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్): సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చర్లపల్లి రైల్వే టర్మినల్స్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం అందించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. రైల్వే టర్మినల్స్ ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీ వస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పదేళ్లుగా ఈ దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో రైల్వే రంగం అభివృద్ధి మిషన్ మోడ్‌లో పూర్తవుతోందన్నారు. కొత్త రైల్వే లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్ తో పాటు లైన్ల ఎలక్ట్రిఫికేషన్ పనులు, 40కి పైగా స్టేషన్ల అభివృద్ధి పనులు శర వేగంగా జరుగుతున్నాయని లేఖలో వివరించారు. ఇందులో భాగంగానే నగరంలో ఉన్న సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లకు పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని, నగర శివార్లలోని చర్లపల్లిలో రూ.415 కోట్లతో కొత్త రైల్వే టర్మినల్ నిర్మాణం వేగవంతంగా పూర్తవుతోందన్నారు. హైదరాబాద్‌కు సంబంధించిన ప్యాసింజర్, గూడ్స్ రైళ్ల రాకపోకలకు చర్లపల్లి రైల్వే టర్మినల్ కేంద్రం కానుందన్నారు. దక్షిణమధ్య రైల్వే కేంద్రమైన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను రూ.715 కోట్లతో అంతర్జాతీయ విమానాశ్రయం స్థాయిలో తీర్చిదిద్దుతున్న విషయాన్ని గుర్తు చేశారు. వచ్చే ఏడాది చివరి నాటికల్లా అత్యాధునిక వసతులతో ప్రజలకు ఈ రైల్వే స్టేషన్‌ను అంకితం చేసేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. అయితే రైల్వేస్టేషన్‌కు ప్రయాణికులు ..మిగతా 2లో

## పార్టీ మారిన వారిపై... క్రిమినల్ కేసులు పెట్టాలి

**కాంగ్రెస్ ప్రభుత్వంలో సీపీఐ భాగస్వామ్యం కాదు**

**మావోయిస్టులేమి రాక్షసులు కాదు, వారితో చర్చలు జరపాలి**



- ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్ వెంటనే నిర్ణయం తీసుకోవాలి
- జాతీయ విపత్తు కింద తెలంగాణకు 10 వేల కోట్లు ఇవ్వాలి
- ఇళ్లకి పంట నష్టానికి 10 వేలు సరిపోవు
- ప్రభుత్వంలో భాగస్వామ్యం అయితే అధికారికంగా సెప్టెంబర్ 17ను నిర్వహించే వాళ్ళం
- రాజీనామా చేయకుండా పార్టీ మారితే ప్రజలను మోసం చేసినట్లే
- సీపీఐ కార్యదర్శి కూనంనేని సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్): పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి, క్రిమినల్ కేసులు పెట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన స్పందించారు. కోర్టు తీర్పుకు అనుగుణంగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్ వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజీనామా చేయకుండా పార్టీ మారితే ప్రజలను మోసం చేసినట్లుగా భావించాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి వాటికి తావు ఉండకూడదన్నారు. తెలంగాణ హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా ఉందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజాస్వామికులపై ఉందన్నారు. ఇకపోతే ప్రభుత్వంలో సీపీఐ భాగస్వామ్యం కాదంటూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం విరీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలసి పోటీ మాత్రమే చేశామని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పదవిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించటానికి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతోందన్నారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం అయితే ..మిగతా 2లో



## సింగిల్ స్టాప్‌గా... గ్రీన్ ఫార్మా సిటీ

**గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలి**

**ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం**

హైదరాబాద్,సెప్టెంబర్ 9(నిఘా న్యూస్) హైదరాబాద్ శివారులోని గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పర్యావరణహితంగా కాలుష్య రహితంగా ఉండేలా గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో సీఎంతో పాటు పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతికుమారి గ్రీన్ ఫార్మా సిటీ ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో ముచ్చర్ల ప్రాంతంలో ఇప్పటికే ఎంపిక చేసిన పరిసరాల్లో గ్రీన్ ఫార్మా సిటీని అద్భుతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు. పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిశ్రమల అభివృద్ధి జరగాలన్నారు. అక్కడ అభివృద్ధికి అవసరమైన రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల నిర్మాణాలను వీలైనంత ..మిగతా 2లో



## సీఎం సహాయ నిధికి పది లక్షల విరాళం

**చంద్రబాబుకు చెక్కు అందించిన ఎమ్మెల్యే మామిడి గోవింద రావు**

2

## పీఏసీ చైర్మన్‌గా ఆరెకపూడి

**ఎస్టిమేషన్ కమిటీ చైర్మన్‌గా పద్మావతిరెడ్డి**
**పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా శంకరయ్య**
**స్పీకర్ నిర్ణయంపై మండిపడ్డ హరీష్ రావు**



హైదరాబాద్ సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్): శాసనసభకు సంబంధించి మూడు కమిటీలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సోమ వారం ప్రకటించారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ పిఎసి చైర్మన్‌గా అరికెపూడి గాంధీ, ఎస్టిమేషన్ కమిటీ చైర్మన్‌గా(అంచనాల కమిటీ) పద్మావతిరెడ్డి, పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా శంకరయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా షాద్ నగర్ ఎమ్మెల్యే కే. శంకరయ్యని నియమించారు. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి వి.నర సింహాచార్యులు ఉత్తర్వులు జారీ చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను తెలంగాణ శాసనసభ మొత్తంగా మూడు ..మిగతా 2లో

## స్వరం తగ్గించి మాట్లాడండి

**సుప్రీం లాయర్‌కు వార్నింగ్ ఇచ్చిన చీఫ్ జస్టిస్**

**హత్యాచారం ఘటనపై కొత్త రిపోర్టు సమర్పించాలని సీబీఐకి ఆదేశం**



న్యూఢిల్లీ సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్): కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటనపై సోమవారం సుప్రీంలో విచారణ జరిగింది. ఆ సయమంలో ఓ లాయర్ తన వాదనలు వినిపిస్తూ బిగ్గరగా అరిచారు. అప్పుడు చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకున్నారు. స్వరాన్ని తగ్గించుకోవాలంటూ ఆ లాయర్‌కు వార్నింగ్ ఇచ్చారు. దీంతో ఆ లాయర్ క్షమాపణలు చెప్పారు. వాదనలు జరుగుతున్న సమయంలో ..మిగతా 2లో

## జగన్ చేసిన పాపాలతో... విజయవాడ మునిగింది



**చివరి దశకు చేరిన వరదలపై యుద్ధం**

**ఇది ముగిస్తే ఇక ఏపీ పునర్నిర్మాణంపై దృష్టి**

**బోట్లు ద్వారా ప్రకాశం బ్యారేజీని ఢీ కొట్టించే కుట్ర**

**సహాయక చర్యలను పర్యవేక్షించిన బాబు**

విజయవాడ సెప్టెంబర్ 9(నిఘా న్యూస్) వరదలపై యుద్ధం చివరి దశకు వచ్చిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ యుద్ధం రేపటితో ముగిస్తే ఇక ఏపీ పునర్నిర్మాణంపై దృష్టి పెడతామని అన్నారు. సింగ్‌నగర్‌లో వరద వచ్చిన తొలిరోజు తాను పర్యటించినప్పటికీ, ఇప్పటికీ చాలా పురోగతి ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మొదటి రోజు ప్రజలు చాలా బాధగా ఉండటం చూశానని అన్నారు. 9వ రోజు ప్రభుత్వంపై పూర్తి నమ్మకం చూస్తున్నానని తెలిపారు. బుడమేరుపై జగన్ ప్రభుత్వం చేసిన పాపాల వల్ల 2.75లక్షల మంది తీవ్ర బాధలు పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా కొన్ని సందర్భాల్లో చివరి వ్యక్తికి సహాయం ..మిగతా 2లో


## నేతలతో ఆర్థిక సంఘం సమావేశం

**ప్రజాభవన్‌లో రాజకీయ పార్టీలు**

**స్థానిక సంస్థలు వాణిజ్య సంస్థలతో చర్చలు**




హైదరాబాద్ సెప్టెంబర్ 9(నిఘా న్యూస్) కేంద్ర ఆర్థిక సంఘం చైర్మన్ పనగారియా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బృందం ప్రజాభవన్ లో పలు సంస్థలు రాజకీయ పార్టీలు స్థానిక సంస్థలు వ్యాపార వాణిజ్య సంస్థల ప్రతినిధులతో విస్తృత స్థాయిలో సమావేశం అయ్యింది. ఆర్థిక సంఘం చైర్మన్ డా. అర్వింద్ పనగారియా, సభ్యులు అజయ్ నారాయణ్ జా, అన్నీ జార్జ్, ..మిగతా 2లో



## ప్రపంచ దేశాలకు చేనేత ఉత్పత్తులు

**తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు**


**ఇన్‌స్టిట్యూట్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు**

**నాంపల్లిలో ఐఐహెచ్‌టీని వర్చువల్‌గా ప్రారంభించిన రేవంత్**

హైదరాబాద్ సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్): తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. సోమవారం నాంపల్లిలో ఐఐహెచ్‌టీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ..మిగతా 2లో

## అక్రమ నిర్మాణాలకు... అనుమతులపై కేసులు

**ముందస్తు బెయిల్ కోసం అధికారుల ప్రయత్నాలు**




హైదరాబాద్ సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్): అక్రమ నిర్మాణాల అనుమతులకు సంబంధించి పలువురు ప్రభుత్వ అధికారులపై సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగానికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇటీవల ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాల కూల్చివేత సందర్భంగా ఈ అక్రమ అనుమతుల ..మిగతా 2లో

## ఢిల్లీకి గులాములైన కాంగ్రెస్ నేతలు

**పార్టీలు మారడం ప్రజాస్వామ్య విరుద్ధం**

**హైకోర్టు తీర్పును స్వాగతించిన బీజేపీ ఎంపీ లక్ష్మణ్**

హైదరాబాద్ సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ అసమర్థ పాలన సాగిస్తోందని రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. సీఎం, మంత్రులు ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారు తప్పితే ప్రజలకు ఒరిగేదేవిరీ లేదన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన విరీడియాతో మాట్లాడుతూ సీఎం, మంత్రులు ఢిల్లీకి గులాములుగా మారారని ఎద్దేవా చేశారు. ప్రజావైద్యం పూర్తిగా పడకేసింది, పేదలు చదువుకునే గురుకులాలను నిర్వీర్యం చేశారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు హైడ్రాను ..మిగతా 2లో



## విద్యా ప్రమాణాల పెంపునకు కృషి

**ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**

2



## రైల్వే టర్మినల్స్ ప్రారంభోత్సవానికి మోడీ

మొదటి పేజీ తరువాయి...

వచ్చి, పోయే మార్గాలు చాలా ఇరుకుగా ఉన్నాయని గుర్తు చేశారు. రేతిల్ బస్ స్టేషన్, ఆల్ఫా హోటల్ మధ్యనున్న రోడ్డు ఇరుకుగా ఉన్న కారణంగా.. రైల్వేస్టేషన్‌కు వచ్చే ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ విషయంలో చొరవచూపాలని ముఖ్యమంత్రిని కోరారు. తెలంగాణలో రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేపడుతున్న చర్యలకు ఈ సహకారం ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పీఏసీ చైర్మన్‌గా ఆరెకపూడి

మొదటి పేజీ తరువాయి...

ఆర్థిక కమిటీలను ఏర్పాటు చేసింది. అన్ని కమిటీల్లోనూ మొత్తం 12 మంది చొప్పున సభ్యులు ఉండనున్నారు. ప్రతిపక్ష పార్టీ నేతకు పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఆ పదవి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. అరికెపూడి గాంధీకి ఆ పదవి కట్టబెట్టడం హాస్యాస్పదమన్నారు. అయితే పీఏసీ పదవి కోసం బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్ నామినేషన్ వేసిన విషయం తెలిసిందే. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అధికార పార్టీ నేతను పీఏసీ చైర్మన్‌గా నియమించిందని హరీష్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన అరికెపూడి గాంధీకి పీఏసీ చైర్మన్ ఇవ్వడం దారుణం. పీఏసీ చైర్మన్ విషయంలో ప్రభుత్వ చర్య అప్రజాస్వామికం. నిత్యం రాజ్యాంగం చేతిలో పట్టుకునే రాహుల్ గాంధీ దీనిపై సమాధానం చెప్పాలి. కేంద్రంలో పీఏసీ చైర్మన్ పదవి ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు ప్రశాంత్ రెడ్డి వేముల, గంగుల కమలాకర్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రామ్ రావు పవార్, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీలు జీవన్ రెడ్డి, భాను ప్రసాద్ రావు, ఎల్ రమణ, సత్యవతి రాథోడ్ నియామకం అయ్యారు.

## పార్టీ మారిన వారిపై... క్రిమినల్ కేసులు పెట్టాలి

మొదటి పేజీ తరువాయి...

సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించే వాళ్ళమని తెలిపారు. కేంద్రం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపొద్దని విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో కేంద్రం రాష్ట్రానికి సహాయం చేయాలన్నా రు. జాతీయ విపత్తు కింద తెలంగాణకు కేంద్రం 6 వేల కోట్లు ఇవ్వాలని, కానీ తమ అంచనా ప్రకారం 10 వేల కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్లు కూలిపోయిన, దెబ్బతిన్న ఇళ్లకి, పంట నష్టానికి రూ.10వేలు సరిపోవన్నారు. నష్టపోయిన దానిలో కనీసం సగం అయిన ఇవ్వాలన్నారు. మావోయిస్టులు ఏమైనా రాక్షసులా నక్సల్‌పై అమిత్ షాకు ఎందుకంత కక్ష అని ప్రశ్నించారు. మావో యిస్టులతో చర్చలు జరపాలన్నారు. మావోయిస్టుల విషయంలో కేంద్రం మాయలో పడి రాష్ట్ర ప్రభుత్వం తప్పులు చేయకూడదని హితవుపలికారు. సెప్టెంబర్ 11నుంచి 17వరకు రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జరుపుతామన్నారు. సెప్టెంబర్ 21వ తేదిన భారీ బహిరంగ సభ ఉంటుందని కూనంనేని సాంబశివరావు వెల్లడిరచారు.

## సింగిల్ స్టాప్‌గా... గ్రీన్ ఫార్మసిటీ

మొదటి పేజీ తరువాయి...

తొందరగా చేపట్టాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, వాటికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు ఉండాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని పనులు చేయాలని సూచించారు. గ్రీన్ ఫార్మా సిటీలో పెట్టుబడులకు ఇప్పటికే పేరొందిన ఫార్మా కంపెనీలు ముందుకు వస్తున్నాయని, త్వరలోనే ఆ కంపెనీలతో సంప్రదింపులు జరుపుతామని సీఎం తెలిపారు. ఔషధాల తయారీ కంపెనీలు, బయోటెక్ అండ్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు కొత్తగా నెలకొల్పే అత్యాధునిక గ్రీన్ ఫార్మా సిటీ సింగిల్ స్టాప్‌గా ఉండాలని అభిప్రాయపడ్డారు. యాంటీ బయాటిక్స్, ఫెర్మంటేషన్ ఉత్పత్తులు, సింథటిక్ డ్రగ్స్, రసాయనాలు, విటమిన్లు, వ్యాక్సిన్లు, డ్రగ్ ఫార్ములేషన్స్, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, ప్రత్యేక రసాయనాలు, కాస్మోటిక్స్ తదితర సంబంధిత ఉత్పత్తులన్నింటికీ ఫార్మా సిటీలో ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. పరిశోధన, శిక్షణ, నైపుణ్యాలకు అవసరమైన ప్రత్యేక విశ్వ విద్యాలయం ఉంటుందని అన్నారు. హెల్త్ కేర్, ఫార్మా రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా అందులో కోర్సులు నిర్వహించాలని సూచించారు.

## స్వరం తగ్గించి మాట్లాడండి

మొదటి పేజీ తరువాయి...

సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ నిరసన ప్రదర్శనలో ఓ లాయర్ రాళ్లు రువ్వినట్లు తన వద్ద ఫోటోలు, వీడియోలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆ సమయంలో అడ్వకేట్ కౌస్తవ్ భాగ్చి మాట్లాడుతూ ఓ సీనియర్ న్యాయవాది కోర్టులో ఎలా అలాంటి వ్యాఖ్యలు చేస్తారని ప్రశ్నించారు. అదే సమయంలో చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ మాట్లాడుతూ కోర్టు బయట జనాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్నారా, గడిచిన రెండు గంటల నుంచి మిమ్మల్ని గమనిస్తున్నానని, గొంతును తగ్గించి మాట్లాడాలంటూ పేర్కొన్నారు. ముగ్గురు జడ్జీల ముందు వీరిరు మాట్లాడుతున్నారని, వీరేమి జనాలను ఉద్దేశించి మాట్లాడటం లేదని సీజే తెలిపారు. సీజే వార్నింగ్‌తో లాయర్ క్షమాపణలు చెప్పారు. వచ్చే మంగళవారం లోపు వైద్యురాలి హత్యాచారం కేసుపై కొత్త రిపోర్టును సమర్పించాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది.

## సీఎం సహాయ నిధికి పది లక్షల విరాళం

**శ్రీకాకుళం సెప్టెంబరు 9 (నిఘా న్యూస్):** విజయవాడ వరద బాధితులకు బాసటగా పది లక్షల రూపాయలు చెక్ ను పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవింద రావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అతలాకుతలమైన విజయవాడ మహా నగర ప్రజలకు బాసటగా ముఖ్యమంత్రి సహాయ నిధికి తన వంతుగా పది లక్షల రూపాయిల చెక్ ను విజయవాడలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అందజేసిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవింద రావు అందించి మానవత్వం చాటుకున్నారు.

# ప్రపంచ దేశాలకు చేనేత ఉత్పత్తులు

మొదటి పేజీ తరువాయి...

సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐఐహెచ్‌టీని ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులు ఏపీ, ఒడిశా రాష్ట్రాలకు వెళ్లి హ్యాండ్లూమ్ కోర్సులు చదవాల్సి వస్తోందని అన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో మాట్లాడి ఐఐహెచ్‌టీకి అనుమతులు తెచుకున్నామని ఈ సందర్భంగా వెల్లడిరచారు. విద్యార్థుల సమయం వృథా కాకూడదని, తెలుగు యూనివర్శిటీలో ఐఐహెచ్‌టీలో ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు. వచ్చే ఏడాది ఐఐహెచ్‌టీని స్కిల్ యూనివర్సిటీకి తరలిస్తామని చెప్పారు. ఒక్కో విద్యార్థికి నెలకు 2500 స్టైఫండ్ ఇస్తామని హామీ ఇచ్చారు.గతంలో సినీ తళుకు బెళుకులు కూడా చేనేతకి తెచ్చారు. కానీ నేతన్నల రాత మారలేదు. గతంలో సిరిసిల్లలో కార్మికులకు బకాయిలు పెట్టారు. ఆ మొత్తం మేము అధికారంలోకి వచ్చాక విడుదల చేశాం. బతుకమ్మ చీరలకు కట్టుకునే స్థాయిలో నాణ్యత లేవు. మంచి డిజైన్‌తో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఒక్కొక్కరి ఏడాదికి 2 చీరలు ఇస్తాం. బతుకమ్మ చీరలు ఆగిపోయాయని ఆలోంచాల్సిన అవసరం లేదు అని రేవంత్ రెడ్డి అన్నారు. నేతన్నలకు రుణమాఫీ ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీకి ఇప్పుడే ఆదేశాలు ఇస్తున్నామని అన్నారు. ‘ వీరీ సమస్యల పరిష్కారానికి వీరీ అన్నగా ఎప్పుడు ముందు ఉంటా. కొడంగల్ నియోజక వర్గంలోని నేతన్నలతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. నేతన్న కొండా లక్ష్మణ్ బాపూజీ వారసులు. త్యాగాలు చేస్తే ఎలా వేలాది కోట్ల ఆస్తులు సంపాదించారు. పదవిని తృణప్రాయంగా త్యాగం చేసింది కొండా లక్ష్మణ్ బాపూజీ‘ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. కేసీఆర్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ నిలువ నీడ ఇచ్చారని సీఎం రేవంత్ తెలిపారు. నాంపల్లిలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని వర్చువల్‌గా




ప్రారంభించారు. లలిత కళాతోరణంలో ఇందుకు సంబంధించిన ప్రారంభోత్సవం నిర్వహించారు. చేనేత అభయహస్తం లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ కార్యాలయం ఏర్పాటుకు కొండా లక్ష్మణ్ బాపూజీ స్థలం ఇచ్చారన్నారు. తెలంగాణ కోసం పదవులను తృణప్రాయంగా వదులుకున్నారని చెప్పారు. కానీ కొంత మంది రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలు, ఉపఎన్నికలు తెచ్చారన్నారు. ఆ ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లు చేసి త్యాగమని చెప్పుకొంటున్నారని విమర్శించారు. గజ్వేల్‌లో ఫాంహౌస్‌లు ఏర్పాటు చేసుకున్నారన్నారు. కేసీఆర్, కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలకు తేడా గమనించాలన్నారు. ఉప ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లతో బాగుపడిరదెవరో ప్రజలకు తెలుసన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ ఎప్పుడూ గుర్తిస్తుందని చెప్పారు. ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకుందామన్నారు. ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేయాలని ప్రధాని, కేంద్ర మంత్రులను కోరామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వారు రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చి తక్షణమే మంజూరు చేశారని చెప్పారు. నాంపల్లి తెలుగు వర్సిటీలో ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేనేతల జీవన విధానంలో మార్పులు రాలేదు. సిరిసిల్ల నేతన్నలకు బకాయిలు చెల్లించలేదు. కాంగ్రెస్ వచ్చాక వెంటనే వాటిని విడుదల చేశాం. 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏటా 2 చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. చేనేతల రుణభారం రూ.30 కోట్లు తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కుల, చేతి వృత్తులకు సముచిత న్యాయం చేస్తాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. నైపుణ్యం గల చేనేత కళాకారులు, నూతన ఆవిష్కర్తల కోసం ఐఐహెచ్‌టీ ప్రారంభించారు. చేనేత రంగంలో ఆవిష్కర్తల ప్రోత్సాహానికి ప్రత్యేక కోర్సులు, శిక్షణ కార్యక్రమాలను ఇక్కడ అందించనున్నారు. అధునాతన పరిశోధన అవకాశాలను ఈ సంస్థ కల్పించనుంది. ఏటా 60 మందికి టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా కోర్సులు ఇవ్వనున్నారు. రైతన్న, నేతన్నలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. చేనేత సమస్యలకు సాంకేతికతే ముఖ్య కారణం. చేనేత ఉత్పత్తులు ప్రపంచానికి ఎగుమతులు కావాలి. అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. మన పిల్లలకు మన నైపుణ్యం అందించేందుకు ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేస్తాం. అతి తక్కువ సమయంలో కేవలం 10 రోజుల్లోనే ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేశాం. ప్రస్తుతానికి ఐఐహెచ్‌టీ తరగతులు తెలుగు వర్సిటీలో అందిస్తున్నాం. త్వరలో ఐఐహెచ్‌టీని స్కిల్ వర్శిటీకి తరలింపు. నేతన్నల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి. చిన్న వయస్సులోనే రేవంత్ సీఎం అయ్యారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలని కృషి చేస్తున్నారని అన్నారు.

# భారత్‌లో తొలి మంకీ పాక్స్

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** కొన్నేళ్ల క్రితం కరోనా మహమ్మారితో వణికిన ప్రపంచాన్ని మంకీపాక్స్ అనే వైరస్ చుట్టు ముడుతోంది. ఇప్పటికే ఆఫ్రికా, యూరోపియన్ దేశాల్లో వ్యాపించిన ఈ వైరస్‌కు సంబంధించి సోమవారం తొలి కేసు నమోదైనట్లు కేంద్రం ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్ట్ చేసింది. భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఢిల్లీలో ఒకరికి వ్యాధి లక్షణాలను గుర్తించినట్లు పేర్కొంది. అతడిని పాజిటివ్‌గా నిర్ధారించినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. పరీక్ష ఫలితాల్లో రోగిలో వెస్ట్ ఆఫ్రికన్ క్లాడ్ 2 ఔనీలీ వైరస్ ఉన్నట్లు గుర్తించామని చెప్పింది. అయితే ఈ ఏడాది మంకీ పాక్స్ సంబంధించి భారత్‌లో ఒక్క కేసు మాత్రమే నమోదైందని తొలిసారి దేశంలో 2022లో 30కిపైగా కేసులు వెలుగు చూశాయని అధికారులు తెలిపారు. ఈ కేసు, 2022లో నమోదైన 30 కేసుల మాదిరిగానే అంత ప్రమాదకారి కాదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, పూనీలీ క్లాడ్ 1 ఆరోగ్య అత్యవసర స్థితికి సంబంధించిన వైరస్ కాదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వివరించింది. అయితే ఇది సోకిన వ్యక్తి ఓ÷ఔనీలీ తీవ్రతను ఎదుర్కొంటున్న దేశం నుంచి ఇటీవల ప్రయాణించిన ఓ యువకుడని తెలిసింది. ప్రస్తుతం అతడిని ఐసోలేషన్‌లో ఉంచినట్లు అధికారులు చెప్పారు. ప్రస్తుతం రోగి పరిస్థితి నిలకడగా ఉందని ఆరోగ్య సమస్యలేవీ లేవని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో వివరించింది. ప్రపంచవ్యాప్తంగా కోరలు చాస్తున్న మంకి పాక్స్ వ్యాధిపై కేంద్రం సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. అనుమానిత వ్యక్తులందరికీ స్క్రీనింగ్, టెస్టింగ్, కాంటాక్ట్ ట్రేసింగ్ చేయాలని సూచించింది. అనుమానిత, ధ్రువీకరించిన వ్యాధిగ్రస్థులకు చికిత్స చేయడానికి ఐసోలేషన్ కేంద్రాలను సిద్ధం చేయడానికి ఆసుపత్రులను గుర్తించాలని రాష్ట్రాలను కోరింది. అలాగే ప్రతిరోజూ ప్రజారోగ్య సంసిద్ధతపై సీనియర్ అధికారులతో సవిరీక్షించాలని కేంద్రం ఆదేశించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం జనవరి 2022, ఆగస్టు 2024 మధ్య 120 దేశాల్లో కేసులు వెలుగు చూశాయి. దాదాపు లక్షకుపైగా కేసులు నమోదుకాగా 220 మరణాలు సంభవించాయి.

# సుద్దగడ్డ వాగుకు శాశ్వత పరిష్కారం

మొదటి పేజీ తరువాయి...

కలెక్టర్‌తో మాట్లాడారు. ముంపు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. బుడమేరు గురించి మాట్లాడుతూ బుడమేరు ఆక్రమణకు పాల్పడిన వారితో మాట్లాడాలి. ఆక్రమణ స్థలం అని తెలియక కొన్నవారు కూడా ఉన్నారు. అందరితో మాట్లాడి చర్యలు తీసుకుంటే మంచిది. నదులు, వాగుల ప్రాంతాల్లోని కట్టడాలపై ప్రజల్లో చైతన్యం రావాలని పవన్ అన్నారు. ఏలేరు వరద ముంపు కారణంగా గొల్లప్రోలులో నీట మునిగిన జగనన్న కాలనీ , పంట పొలాలను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిశీలించారు. ముఖ్యంగా ఏలేరుకు దిగువన గల సుద్దగడ్డ వాగుకు వరద పోటెత్తడంతో స్థానిక కాలనీలు అన్నీ నీటిలో మునిగిపోయాయి. పడవలో వెళ్లి ముంపు ప్రాంతాలను పవన్ పరిశీలించారు. సుద్దగడ్డ వాగు సమస్యకు ఇక్కడి ఎమ్మెల్యేగా పూర్తి స్థాయి పరిష్కారం చూపుతానని పవన్ కల్యాణ్ స్థానికులకు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో చేసిన తప్పులకు ప్రజలు నష్టపోయారన్నారు. ఆ తప్పులను కూటమి ప్రభుత్వంలో మేము సరి చేయాల్సిన అవసరం ఏర్పడిరదని అన్నారు. ఏలేరు రిజర్వాయర్ వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు సవిరీక్షించి తగు సూచనలు ఇస్తున్నామన్నారు. ప్రజల బాధలు స్వయంగా పరిశీలించేందుకే ఆరోగ్యం సరిగా లేకపోయినా క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చానని చెప్పారు. గత ప్రభుత్వంలో పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చిందని.. కష్టాల్లో ఉన్న పంచాయతీలను ఆదుకోవడం బాధ్యతగా తీసుకున్నానని పవన్ పేర్కొన్నారు. బుడమేరుకు సంబంధించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా వంటి వ్యవస్థ కంటే ముందుగా ఆక్రమణలు



చేసిన వారితో మాట్లాడాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బుడమేరు ఆక్రమణలు చాలా మంది తెలిసో తెలియకో చేసిన వారు ఉన్నారని ఆయన అన్నారు. ఆక్రమణ స్థలం అని తెలియక కొన్నవారు కూడా ఉన్నారన్నారు. ముందుగా ఆక్రమణలు గుర్తించి అందరితో కలిసి కూర్చుని మాట్లాడి చర్యలు తీసుకుంటే మంచిది అన్నది తన వ్యక్తిగత అభిప్రాయమని పవన్ చెప్పుకొచ్చారు. నదీ పరివాహక ప్రాంతాలు, వాగు పరివాహక ప్రాంతాల్లో కట్టడాలపై ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. అనుకోకుండా వచ్చిన భారీ వర్షాలతోనే ఈ పరిస్థితి ఏర్పడిరదన్నారు. రాష్ట్రమంతటా ఈ వర్షాలున్నాయని పవన్ కల్యాణ్ వెల్లడిరచారు. వరద విపత్తు నుంచి కోలుకోవడానికి విజయవాడకు కాస్త సమయం పట్టొచ్చని అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో కూడా వరదలు విపత్తులు వచ్చిన వేళ కోలుకోవడానికి సమయం పడుతుందని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## జగన్ చేసిన పాపాలతో...
# విజయవాడ మునిగింది

మొదటి పేజీ తరువాయి...

చేయలేకపోయామని అన్నారు. బోట్లు ద్వారా ప్రకాశం బ్యారేజీని ఢీ కొట్టించే కుట్ర పన్నారని విమర్శలు చేశారు. మొన్నటి వరకూ ఇసుక దొంగ వ్యాపారం చేసిన బోట్లను, ప్రజలను ముంచేందుకు పంపించారని ఆరోపించారు. గత ఏడాది ఇదే రోజు ఏ ఆధారం లేకుండా అక్రమ కేసులో నన్ను వైసీపీ ప్రభుత్వం అరెస్టు చేసింది. ఆ రోజు ప్రజలంతా నా వెంట నిలిచారు. నా పట్ల అంత ఆదరణ చూపిన ప్రజల కోసం నా జీవితం అంకితం చేసి పని చేస్తా. నన్ను ఏ పేరుతో పిలిచినా పలుకుతూ, వారి మధ్యే ఉండి పని చేస్తా. ఈ రోజు ప్రజలకు కష్టం వస్తే నేనూ వారి మధ్య ఉన్నా. ఆ రోజూ బస్సులోనే ఉన్నా, ఈ రోజూ బస్సులోనే ఉన్నా, ప్రజల ముఖాల్లో నవ్వు చూద్దామనుకుంటుంటే, ఒక్కో ఇంట్లో ఒక్కో విషాద ఘటన ఉంది. అర్బన్ కంపెనీ సాయంతో పాడైన అన్ని వస్తువులు బాగు చేయిస్తున్నాం. ఈ యాప్ వినియోగంపై ప్రజల్లో చైతన్యం పెంచుతాం. ప్రజలు నిలదొక్కు కునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సాయం అందిస్తుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జఠిలమైన సమస్యను సమన్వయంతో ప్రణాళికతో జాగ్రత్తగా పరిష్కరిస్తున్నామని అన్నారు. ఆప్కో, ఇతరత్రా దగ్గర ఎన్ని బట్టలు ఉంటే అన్నీ తెప్పించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంటిలో ఉండే వారికి తలా ఒక జత బట్టలు ఇస్తామని అని మాటిచ్చారు. ఆప్కో లేదా ఇతర సంస్థల నుంచి వెంటనే దుస్తులు తెప్పించి ఇచ్చే ప్రయత్నం చేయాలని సంబంధిత అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉంటే.. సోమవారం సాయంత్రం వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటించారు. విజయవాడలోని ఉర్మిలా నగర్, కవేలా సెంటర్, సింగ్ నగర్, పైపుల రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించి, వరద బాధితులను పరామర్శించారు. ’ ఒక్కో ఇంటికి ఒక్కో జత బట్టలు ఇస్తాము. చాలామంది బట్టలు పోయాయి అని చెబుతున్నారు. చెడిపోయిన వస్తువులను బాగు చేసేందుకు అర్బన్ కంపెనీకి బాధ్యతలు అప్పగిస్తాం. ఇన్సురెన్స్ క్లయిమ్ పెడితే వెంటనే ఇప్పిస్తాం. కాల్స్‌కు రెస్పాండ్ కావాలి. వీరీరు ఫీడ్ బ్యాక్ ఇస్తేనే మాకు నాణ్యమైన సేవలు అందించేందుకు వీలుంటుంది ’ అని వరద బాధితులకు సీఎం సూచించారు. ఇదిలావుంటే ఇటీవల ప్రకాశం బ్యారేజీకి బోట్లు ఢీకొన్న ఘటనపై అధికారులు సీఎం చంద్రబాబుకు నివేదిక సమర్పించారు. ఈ ఘటనలో కుట్రకోణం ఉందని తెలిపారు. డ్యాంను ఢీకొన్న బోట్లు వైసీపీ నేతలు, కార్యకర్తలవేనని నిర్ధారించారు. వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, మాజీ ఎంపీ నందిగం సురేష్ అనుచరుల బోట్లుగా గుర్తించినట్లు వెల్లడిరచారు. ఇసుక అక్రమ తవ్వకాలకు నందిగం సురేష్, ఉషాద్రికి చెందిన బోట్లనే వినియోగించుకునే వారని చెప్పారు. బోట్ల రిజిస్ట్రేషన్ల నెంబర్ల ద్వారా వాటి యజమానులను గుర్తించినట్లు పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజీని ఢీకొన్న బోట్లను ఉషాద్రి, కర్రి నరసింహా స్వామి, గూడూరు నాగమల్లీశ్వరిలకు చెందినవిగా గుర్తించారు. ఉషాద్రికి చెందిన 3 బోట్లను కలిపి కట్టడం వెనుక కుట్ర కోణం దాగి ఉన్నట్లు చెప్పారు. సాధారణంగా మూడిరటిని కలిపి కట్టారని వాటికి ఇనుప చైన్ల లంగరు వేయకుండా ప్లాస్టిక్ తాళ్లతో కట్టేసినట్లు పేర్కొన్నారు. తమ బోట్లతో పాటు సవిరీపంలోని మరో రెండిరటిని కూడా కొట్టుకెళ్లేలా కుట్ర చేశారని నివేదికలో తెలిపారు. ఈ నెల 2న తెల్లవారు జామున 3 గంటల సమయంలో ఐదు బోట్లు ప్రకాశం బ్యారేజీ గేట్లను ఢీకొట్టినట్లు నివేదికలో పేర్కొన్నారు. అవి గేట్లకు ఉండే కౌంటర్ వెయిట్లకు కాకుండా బ్యారేజీ పిల్లర్లను బలంగా తాకితే ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండేదని చెప్పారు. మరోవైపు, పోలీసులు నిందితుల కాల్ డేటాను విశ్లేషిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నారు. రామ్మోహన్, ఉషాద్రిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 2న ప్రకాశం బ్యారేజీకి 11.42 లక్షల క్యూసెక్కుల మేర వరద వచ్చి చేరింది. అదే రోజున వేకువజామున మూడు గంటల సమయంలో ఎగువ నుంచి పడవలు కొట్టుకొచ్చి.. 67,68, 69 గేట్లను ఢీకొట్టాయి. వీటిలో ఒకటి ప్రవాహ ఉద్ధృతికి కొట్టుకు పోయింది. మరొకటి జాడ కనిపించలేదు. మిగిలిన వాటి వల్ల రెండు గేట్లు దెబ్బతిన్నాయి. అయితే, దీనిపై కుట్ర కోణం ఉందనే అనుమానాలు వ్యక్తం కావడంతో ఇరిగేషన్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒకేసారి 4 బోట్లు రావడంపై సమగ్ర దర్యాప్తు చేయాలని చెప్పారు. అటు, ఈ ఘటనపై పోలీసుల దర్యాప్తులో పలు కీలక విషయాలు వెల్లడవుతున్నాయి. పడవల్ని కొద్దిరోజుల కిందటే ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని గొల్లపూడి వైపు తెచ్చి నిలిపారని, అంతకు ముందు వరకూ అవి గుంటూరు జిల్లా వైపు ఉన్న ఉద్దండరాయునిపాలెం వైపు ఉండేవని తేలింది. అయితే, కొద్ది రోజుల కిందటే వీటిని ఎందుకు తెచ్చారు. గొల్లపూడి రేవు దగ్గర ఉన్న శ్మశానం దగ్గర ఎందుకు కట్టి ఉంచారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా పడవల్ని వేటికవే నది ఒడ్డున లంగరు వేసి కట్టి ఉంచుతారు. కానీ, ఇక్కడ మాత్రం మూడు పడవల్నీ కలిపి ప్లాస్టిక్ తాళ్లతో కట్టి ఉంచారు. కృష్ణా నదిలో నీటి మట్టం పెరుగుతున్న క్రమంలో, ఏ పడవకు ఆ పడవను లంగరు వేసి కట్టి ఉంచాలని స్థానికులు హెచ్చరించినా యజమానులు పట్టించుకోలేదని పోలీసుల దృష్టికి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరుగుతుందని చెప్పినా నిర్లక్ష్యం చేశారని పోలీసులకు కొందరు వివరించినట్లు సమాచారం.



## నేతలతో ఆర్థిక సంఘం సమావేశం

మొదటి పేజీ తరువాయి...

డా. మనోజ్ పాండా, సౌమ్య కాంతి ఘోష్, సంఘం కార్యదర్శి రిత్విక్ పాండేల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీల మేయర్లు చైర్మన్ లతో ముందుగా సమావేశమైంది. అనంతరం గ్రామపంచాయతీల మాజీ సర్పంచులు, జడ్పిటిసిలు, ఎంపీపీలతో, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, సంఘ సభ్యులతో అధికారులతో సమావేశమైంది. వ్యాపార వాణిజ్య సంస్థలైన అలీఫ్, ఫిక్కీ, సి.ఐ.ఐ ప్రతినిధులతో సమావేశం జరిగింది. సాయంత్రం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కేంద్ర ఆర్థిక సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు సిరిసిల్ల రాజయ్య, టి రామ్మోహన్ రెడ్డి, బిజెపి పార్టీ నుండి ఈటల రాజేందర్, కాసం వెంకటేశ్వర్లు, ప్రకాష్ రెడ్డి, బిఆర్ఎస్ నుండి టి హరీష్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, వివేకానంద, సిపిఎం నుండి నంద్యాల నరసింహారెడ్డి, టిడిపి నుండి సామా భూపాల్ రెడ్డి, ఎన్ దుర్గాప్రసాద్, బీఎస్పీ నుండి జనత్ కుమార్, బి ఈశ్వర్, ఎంఐఎం పార్టీ నుండి అక్బరుద్దీన్ ఓవైసీ, సయ్యద్ అవిరీన్ జాఫ్రీ, అహ్మద్ బలాల, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి సుధాకర్, బుర్ర రేణు గౌడ్, అబ్బాస్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల పెంపునకు కృషి

**ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ 9 సెప్టెంబర్ (నిఘా న్యూస్):** సుభాష్ నగర్ డివిజన్ రాంరెడ్డి నగర్ లో గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ ఎండి శ్రీనివాస్ సాదు మేనేజింగ్ ట్రస్ట్ కె. రఘురామన్ సహాయ సహకారాలతో సుమారు 2 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన “మండల ప్రాథమిక పాఠశాల”ను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ చదువు తోనే మనలోని అజ్ఞానం తొలగినపుడే విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ పుప్పాల భాస్కర్ ఎంఈవో హరిశ్చంద్ర హెడ్ మాస్టర్ కృపాకర్ ఎంఆర్పి రమేష్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ దుర్గా రావు రామ్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వామన్ గుప్తా కోశాధికారి గోవింద్ పాస్టర్ సత్యనారాయణ రాజు శ్రీనివాస్ సీడీ రాజు బాబు షేక్ రాజు చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి గులాములైన కాంగ్రెస్ నేతలు

మొదటి పేజీ తరువాయి...

తెరపైకి తెచ్చారు. చట్టం చేయకుండా జీవో ద్వారానే హైడ్రాను నడుపుతున్నారు. ఉచిత బస్సు ప్రయాణం పెట్టి బస్సుల సంఖ్యను తగ్గించారు. రైతుబంధు రాక, రుణమాఫీకాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ 9 నెలల పాలనలో 400 మందికిపైగా రైతులు చనిపోయారు. రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ చేసిన మోసానికి సురేందర్‌రెడ్డి ఆత్మహత్యే తార్కాణం. ఫసల్ బీమా అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పింది. కానీ ఇప్పటి వరకు దాని ఊసే ఎత్తట్లేదు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఆందోళన బాట పడితే ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఎమ్మెల్యేల పార్టీమార్పుపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలో చేరి మంత్రి అవుతున్నారు. భారాస తరహాలోనే కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోంది. ఎమ్మెల్యేల పార్టీ మార్పుపై స్పీకర్ నిర్ణయం తీసుకోకుంటే కోర్టు నిర్ణయం తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. భాజపా విలువలతో కూడిన రాజకీయాలను కోరుకుంటోందని లక్ష్మణ్ అన్నారు.

## అక్రమ నిర్మాణాలకు... అనుమతులపై కేసులు

మొదటి పేజీ తరువాయి...

వ్యవహారం వెలుగులోకి వచ్చింది. హైడ్రా ఫిర్యాదు మేరకు అధికారులపై సైబరాబాద్ ఆర్థిక విభాగం పోలీసులు కేసులు నమోదు చేశారు. చందానగర్, బాచుపల్లిలోని ప్రభుత్వ ఉద్యోగులపై ఈమేరకు చర్యలు తీసుకున్నారు. మరోవైపు కేసుల నమోదుతో ప్రభుత్వ అధికారులు తాజాగా ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్, లాండ్ అండ్ రికార్డ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, హెచ్ఎండీఏ అసిస్టెంట్ ఎలానింగ్ ఆఫీసర్ సుధీర్ కుమార్ ముందస్తు బెయిల్‌కు పిటిషన్ దాఖలు చేసుకున్నారు. ఈక్రమంలో ప్రభుత్వ అధికారులకు బెయిల్ ఇవ్వొద్దంటూ కోర్టును ఆర్థిక విభాగం పోలీసులు కోరారు.

# శ్రీరంగపట్నంలో భారీ వర్షాలు

## వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే బత్తుల

## సురక్షిత ప్రాంతాలకు బాధితుల తరలింపు

**శ్రీరంగపట్నం, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, శ్రీరంగపట్నం గ్రామంలో అకాల వర్షాలు కారణంగా చెరువులు, కాలువలు పొంగి వరద నీరు ఊరు మీదకి రావడంతో గ్రామంలో కొన్ని ప్రాంతాలు ముంపుకు గురైన విషయం తెలుసుకుని వారిని పరామర్శించి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అందుతున్న వైద్య సదుపాయాలను దగ్గరుండి పర్యవేక్షించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ. ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు వల్ల వరదలు గ్రామాలను ముంచెత్తాయని మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాలువ పూడిక పనులు చేపట్టడం వలన 50 శాతం ముంపుకి గురికాకుండా ఆపగలిగాము కానీ పూర్తి పరిష్కారం చేయలేక పోయామని కాలవ వల్ల శ్రీరంగపట్నం, కూనవరం, మునగాల మునగకుండా ఉండాలి అంటే ఈ కాలువను తొర్రిగడ్డ పంపింగ్ హౌస్ కి మళ్లించే విధంగా ఎన్డి ఏ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జాయింట్ సెక్రెటరీ మేడిశెట్టి శివ రామ్ శ్రీరంగపట్నం ప్రెసిడెంట్ మద్దల రమణ బదిరెడ్డి రాజా ఈస్ట్ గానుగూడెం సర్పంచ్ గల్లా రంగా, దొడ్డి అప్పలరాజు తన్నీరు తాతాజీ అడపా అంజి బాబు ,రాజానగరం మండలం కన్వీనర్ వేగిశెట్టి రాజు నాతిపామ్ దొర బాబు యర్రంశెట్టి పోలరావు వాక రాజు దేవన దుర్గా ప్రసాద్ కోలా జాన్ ప్రసాద్ గొల్లకోటి సీతారామకృష్ణ మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి సోమవారం పేదలకు అన్నదానం

**జగ్గంపేట, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోత నవీన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రతి సోమవారం దాతల సహకారంతో అన్నా క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. ఈ సోమవారం అన్న క్యాంటీన్ కు సహాయం అందిస్తున్న దాత జగ్గంపేట మండలం రాజపూడి గ్రామానికి స్వర్గీయ భూసాల నూకరాజు సత్యవతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు రాజపూడి గ్రామ సర్పంచ్ భూసాల విష్ణుమూర్తి తెలుగుదేశం పార్టీ నాయకులు బుసాల బాబురావు ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్



పిలుపుమేరకు ఈ ఎన్టీఆర్ విగ్రహం వద్ద దాదాపు 20 నెలల కాలంగా అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి దాతల సహకారంతో పేదవారి కడుపునింపుతున్నారని ఈ సోమవారం మాకు అవకాశం రావడం మా అదృష్టంగా భావిస్తున్నామని విష్ణుమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, వేములకొండ జోగారావు, బద్ది సురేష్, మంచాల హేమాద్రి, నాగిరెడ్డి అనిల్, గంటా రమణ, కుప్ప తాతారావు, నల్ల చిరంజీవి, ముక్క పాలు బాబు, ప్రేమ స్వరూప్ బుజ్జి, పాలిశెట్టి సతీష్, గారపాటి సత్తిబాబు, కేసు బోయిన చిన్ని, తుమ్మల కిషోర్, అప్పాజీ, పుర్రె వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ చీఫ్ కు శుభాకాంక్షలు తెలిపిన నేతలు

**రామంతాపూర్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** నూతన టీపీసీసీ అధ్యక్షులుగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను సోమవారం ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బరిలో ఉన్న పలేపు కోటేష్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలేపు కోటేష్ మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎన్ఎస్ యూఐ లో చురుకైన కార్యకర్తగా, కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేసిన మహేష్ కుమార్ గౌడ్ యూత్ కాంగ్రెస్, పిసిసి లోను ఎన్నో పదవులను చేపట్టి పార్టీ పటిష్టత కోసం కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అప్పటి ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు చేపట్టి అప్పటి పిసిసి అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విజయవంతంగా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి విశేషమైన సేవలు అందించారని పలేపు కోటేష్ కొనియాడారు. అతి చిన్న వయసులో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, పిసిసి అధ్యక్షునిగా, ఎమ్మెల్సీగా పదవులను చేపట్టిన మహేష్ కుమార్ గౌడ్



భవిష్యత్తులో మరెన్నో పదవులు చేపట్టాలని పలేపు కోటేష్ ఆకాంక్షించారు.

# గణనాథుని పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ దీపిక రెడ్డి

**మేడ్చల్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రతిష్ఠించిన వినాయకుడికి మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి దంపతులు పూజలు నిర్వహించడం జరిగినది. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ గణనాథుడి దయ, కృప, పట్టణ ప్రజల పై ఎల్లపుడూ ఉండాలని, ప్రజలు తలపెట్టిన పనులకు ఎటువంటి విఘ్నాలు కలగకుండా పూర్తి కావాలని విఘ్నేశ్వరుడిని కోరుకున్నట్లు తెలిపారు. మున్సిపల్ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా ఉండేలా దీవించాలని ఆకాంక్షించినట్లు పేర్కొనారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగి రెడ్డి, కౌన్సిలర్లు జాకట దేవరాజు తుడుం గణేష్, మర్రి శ్రీనివాస్ రెడ్డి, జంగ హరికృష్ణ యాదవ్,కౌడె మహేష్, కో ఆప్షన్ మెంబర్ నవీన్ రెడ్డి, నాయకులు శ్రవణ కుమార్ గుప్తా మల్లేష్ గౌడ్, మధుకర్ యాదవ్, మున్సిపల్ అధికారులు,



సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# విచ్చలవిడిగా... డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేటు ఆసుపత్రులు

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** సామాన్య ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ పోవాలంటే అమ్మో అంటున్నారు. అధికారులు ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా పట్టించుకోవడంలేదని సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్ ఆందోళన వ్యక్తపరిచారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో ప్రవేట్ హాస్పిటల్లో విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్ వాటి పైన చర్య తీసుకోవాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలో ప్రవేట్ హాస్పిటల్ సామాన్య ప్రజలు వెళ్లాలంటే ఇబ్బందిగా మారిందన్నారు. టెస్టుల పేరుతో అనేకమంది విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తుందన్నారు. డిఎంహెచ్వో నామ మాత్రం తనిఖీలు చేస్తున్నారు. తప్ప వాటిపైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికే నారాయణఖేడ్ నియోజకవర్గంలో హాస్పిటల్లో రోజు ఒక హాస్పిటల్లో ఏదో సందర్భంలో మరణిస్తున్న అధికారులు మట్టుకు పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రైవేట్ హాస్పిటల్ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిరంజీవి పుప్పాల అశోక్ గణపతి రాము అశోక్ గణపతి తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఉప్పల్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** లైన్ల షిఫ్టింగ్, జిహెచ్ఎంసి రోడ్డు వైన్డింగ్ పనుల కారణంగా ఈనెల 10 వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఉప్పల్ భగాయత్ ఏ.ఈ. బి.కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి రామ్ రెడ్డి నగర్ ఫీడర్ ఉప్పల్ సబ్ స్టేషన్ పరిధిలోని బాలకృష్ణ నగర్, కెసిఆర్ నగర్ సాయికృష్ణ కాలనీ, శ్రీ రామ కాలనీ, వెంకట సాయి నగర్, శ్రీనగర్ కాలనీ, అన్నపూర్ణ కాలనీ, సాబేర కాలనీ, కురుమ నగర్, సత్యా నగర్, లక్ష్మీ శ్రీకాంత్ నగర్, కేటీఆర్ నగర్,



భరత్ నగర్ రోడ్-10, కామాక్షి పురం, వాసవి నగర్, రామ్ రెడ్డి, కామాక్షి పురం రామంతపూర్ తదితర ప్రాంతాల్లో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అలాగే 11 కె.వి.లక్ష్మీనారాయణ కాలనీ ఫీడర్ పరిధిలో టీ.వీ. కాలనీ, గాంధీ నగర్, నేతాజీ నగర్, అరవింద్ నగర్, శ్రీ రమణపురం, కేటీఆర్ కాలనీ, జనప్రియ అపార్ట్మెంట్స్, జిహెచ్ఎంసి డంపింగ్ యార్డ్, తదితర ప్రాంతాలలో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు, వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.



వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నల్లకుంటలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్.

*-గోల్నాక, సెప్టెంబర్ 9(నిఘా న్యూస్):*

## ఐదవ వార్డులో గణనాధునికి పూజలు



**ఇల్లందు, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** స్థానిక ఐదో వార్డులో నెంబర్ 2 బస్తి శ్రీ సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా వార్డులో ప్రజలందరూ పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణనాథుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు యువజన సభ్యులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



**ఇల్లందు, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో పలు వార్డులలోని వరద బాధితులకు జహరాభీ నిత్యావసర సరుకులు కాయగూరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ పగడాల చందు సలీం కౌన్సిలర్ పత్తి స్వప్న మాజీ కౌన్సిలర్ రవి నాయక్ కాంగ్రెస్ నాయకులు నయీమ్ ఉన్నారు.

## కేఎస్ పీవీ లే అవుట్ లో వినాయక వేడుకలు



**గోకవరం, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** స్థానిక తంటికొండ రోడ్డు లోని సీఎండీ కేఎస్ పీవీ లే అవుట్ లో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. సీఎండీ కె ఎస్ పి వి లేఅవుట్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మొదటి రోజు రామసేన ట్రెజరర్ మామిడి వీర వెంకట సత్యనారాయణ (అయ్యప్ప ), దేవి దంపతులచే డాక్టర్ వల్లూరు జగన్నాథం శర్మ పంతులు ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. రెండోవ రోజు రామసేన సభ్యులు ఇనకోటి బాపన్న దొర, సూర్యకాంతం, మూడవ రోజు సోమవారం తామర్ల రాంబాబు, పద్మ దంపతులచే అర్చకులు పూజ కార్యక్రమం నిర్వహించారు. సీఎండీ కె ఎస్ పి వి లే అవుట్ లోని వినాయకుని మండపనికి చుట్టు పక్కల భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోను వాడ వాడల వినాయక చవితి ఉత్సవాలు ఎంతో వైభవంగా, సందడిగా జరుగుతున్నాయని అన్నారు. భక్తులు ఎంతో నిష్ఠ, నియమాలతో వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అలాగే గ్రామంలోని పలు గణేష్ మండపాలు, వేడుకల ఏర్పాటుకు తమ రామసేన సంస్థ తరపున సహాయ, సహకారాలు అందించామని తెలిపారు.

## దొంగను పట్టుకొని కొట్టడంతో మృతి

### ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

### మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ







**తూప్రాన్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ సబ్ డివిజన్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివంపేట్ మండలంలోని గోమారం పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి చోరీకి పాల్పడ్డాడని గ్రామంలోని గంగిరెడ్డి తిరుపతిరెడ్డి (26) మణికంఠ గౌడ్ (28) పట్టుకొని కొట్టగా గుర్తు తెలియని వ్యక్తి మరణించినాడు. అతని బాడీని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. చనిపోయిన వ్యక్తిపై దాడి చేసిన నిందితులను అదుపులోకి తీసుకొని చట్ట ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నామని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు.

## శంకర భారతి మహారాజ్ ని సన్మానించిన ఎమ్మెల్యే





**నారాయణఖేడ్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** సోమవారం నారాయణఖేడ్ పట్టణంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్.పట్లోళ్ల సంజీవరెడ్డి నివాసంలో మహారాజ్ శంకరి భారతి మహారాజ్ ఎమ్మెల్యే స్వగృహానికి రావడంతో శాసనసభ్యులు సంజీవరెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి, మహారాజ్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుండె రావ్ సంగారెడ్డి అంజిరెడ్డి హరిలాల్ శ్రీనివాస్ రెడ్డి కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో వినాయక పూజలు



**మేడ్చల్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటి పరిధిలోని 4వ వార్డు కిష్టాపూర్ వీకర్ సెక్షన్ కాలనీ లో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో భారీ గణనాధుని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా వినాయకునికి హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ భాస్కర్ ముదిరాజ్ మాట్లాడుతూ తమ కాలనీలో యూత్ సభ్యుల ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుండి గణనాధుని ప్రతిష్ఠించడం జరుగుతుందని తెలిపారు. వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు భాస్కర్ ముదిరాజ్, శ్యామ్, రాజు, ఎల్లేష్,విక్రమ్, వినయ్, మనోజ్, తేజ,వెంకటేష్,పవన్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

### ఎంపీడీవో పద్మజ్యోతి



**గోకవరం సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్న కారణంగా చెరువులు,వాగులు పొంగి పొర్లుతున్నాయని, అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరిన ఎంపీడీవో పద్మజ్యోతి. కృష్ణుని పాలెం గ్రామపంచాయతీ సంజీవ్ నగర్ గ్రామంలో టిడిపి నేత మాజీ జెడ్పిటిసి పాలూరి బోసు బాబుతో కలిసి ఉరకాలువను సందర్శించిన ఎంపీడీవో పద్మజ్యోతి. ఈ సందర్భంగా ఎంపీడీవో పద్మ జ్యోతి మాట్లాడుతూ ఎగువన కురిసిన వర్షాలకు ఊర కాలువ భారీగా ప్రవహిస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె హెచ్చరించారు. పిల్లలను అటువైపు వెళ్లనీయవద్దని తల్లిదండ్రులకు సూచించారు. బోసు బాబు మాట్లాడుతూ వరద ఉధృతిని గమనించిన స్థానిక ఎస్సై పవన్ కుమార్ భారిగేట్లును ఏర్పాటు చేయడమే కాకుండా కాపలాగ పోలీస్ సిబ్బందిని ఉంచడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణుని పాలెం పంచాయతీ కార్యదర్శి రమణకుమారి, వీఆర్వో రామ తులసి, అంగన్వాడి టీచర్ అప్పయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి మండపాలను సందర్శించిన కార్పొరేటర్



**చిలుకా నగర్, సెప్టెంబరు 9 (నిఘా న్యూస్):** చిల్కానగర్, ఉప్పల్ డివిజన్ల పరిధిలోని చిల్కానగర్ గుట్ట, బీరప్ప గడ్డ, రాఘవేంద్ర నగర్, సాయిరాం నగర్, చిల్కానగర్ మర్రిచెట్టు ప్రాంతం, ఉప్పల్ భరత్ నగర్ లో వివిధ బస్తీలు కాలనీలలో ఏర్పాటు చేసిన గణేశు డి మండపాలను కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత సందర్శించారు. ఈ సందర్భంగా విగ్నేశ్వరుడికి ఆమె పూజలు నిర్వహించారు. విగ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో బన్నాల గీతా పాల్గొని భక్తులకు వడ్డించారు. న్యూ ప్రశాంత్ నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపానికి ఆమె లడ్డూని బహూకరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, రామాంజనేయులు, శ్యామ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.





**వలిగొండ పట్టణ కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం రోజున హుండీ లెక్కించగా నాలుగు నెలలకు గాను 60వేల రూపాయల ఆదాయం, కానుకలు వచ్చినట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బోళ్ల రామచంద్రయ్య, కమిటీ సభ్యులు కంకల కృష్ణయ్య,బత్తిని సహదేవ్, ఎమ్మె మల్లేశం, పబ్బు స్వామి గౌడ్, కాసుల వెంకన్న గౌడ్, బత్తిని సైదులు గౌడ్, పోలెపాక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.**

*-వలిగొండ, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):*



వినాయక నవరాత్రి ఉత్సవాల మూడవరోజు సోమవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాగ్ అంబర్ పేట్ డివిజన్ నందనవనం కాలనీ,గోల్నాక డివిజన్ గోవింద నగర్ లోని వినాయక మంటపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు పద్మ వెంకటరెడ్డి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):*

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మేయర్



**బాలాపూర్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో బాగంగా మంత్రాల చెరువు కట్టపై వినాయక నిమజ్జన ఏర్పాటు పనులను, మున్సిపల్ సాధారణ నిధులతో ఏర్పాటు చేసిన క్రేన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, కార్పొరేటర్లు 12వ వార్డు ఇంద్రావత్ రవి నాయక్,14 వ వార్డు ముత్తంగి కరుణానిధి, 29వ వార్డు నీలా రవి నాయక్, మీర్పేట్ సీఐ నాగరాజు, మీర్పేట్ మున్సిపల్ కమీషనర్ ఆర్ జ్ఞానేశ్వర్, డిఈఈ వెంకన్న, ఏఈఈ శ్రీనివాసులు, వర్క్ ఇన్స్పెక్టర్లు భావన, సిబ్బంది పాల్గొన్నారు.

## కాళోజి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### డా.రాజ్ నారాయణ ముదిరాజ్



**జియాగూడ, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** తెలంగాణలో భాష సాహిత్య రంగంలో ఎనలేని కృషిచేసి, ప్రత్యేకించి తెలుగు భాషాభివృద్ధి కోసం పాటుపడిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, ప్రజాకవి, తెలుగు రచయిత, పద్మ విభూషణ్ డాక్టర్ కాళోజి నారాయణరావును నేటి విద్యార్థులు యువకులు ఆదర్శంగా తీసుకుని తెలుగు భాషాభివృద్ధికి పాటు పడాలని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ అన్నారు. సోమవారం జియాగూడాలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల హుస్సేనీ ఆలంలో తెలంగాణ భాషా దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. తెలుగు భాష సీనియర్ ఉపాధ్యాయురాలు ఠాకూర్ అనితా దేవికి తెలుగు భాషా శిరోమణి అవార్డు-2024ను శాలువా, పూలమాల, జ్ఞాపకతో డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మమ్మద్ ముజీముద్దీన్ సంఘ సేవకులు డాక్టర్ గణేష్ సింగ్, పాఠశాల ఉపాధ్యాయులు సాహేరా అంజుమ్, షమీం సుల్తానా ఎం.అమీనా, సయ్యదా అస్రా పాల్గొని ప్రసంగించారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ పోస్టర్ ఆవిష్కరణ



**మనోహరాబాద్, సెప్టెంబర్ 9 నిఘా న్యూస్):** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్ ను జిల్లా కోఆర్డినేటర్ వెంకటస్వామి ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయురాలు స్వరూప అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఉమాదేవి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాళ్ళకల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ ఎలాంటి విద్యార్హతలు లేకున్నా పదవ తరగతి ఇంటర్మీడియట్ చదవవచ్చని తెలిపినారు. కంపెనీలలో, ఇండస్ట్రీలలో పనిచేసే యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. దరఖాస్తు అప్లై చేయుటకు ఈ నెల సెప్టెంబర్ 30 లోపల దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కాళ్ళకల్ ఉన్నత పాఠశాలలో అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఉమాదేవిని సంప్రదించగలరని తెలిపారు. ఈకార్యక్రమంలో స్టెల్లా, గీత, సుజాత శ్రీనివాసరావు, నాగిరెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాకర్ సభ్యునికి ఆర్థిక సహాయం



**వరంగల్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో మన వాకర్ సభ్యుడైన కర్ణ కంటి కుమార్ ఆరోగ్య సమస్యతో కొద్ది రోజులుగా బాధపడుతున్నాడు. మన వాకర్ సభ్యులందరూ కలిసి సోమవారం 20 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మామిళ్ల నరసింహులు శశిధర్ వీరన్న ఆకుల రమేష్ సురేష్ శివ నరసన్న ప్రసాద్ జానకి రాములు నరేందర్ బసవరాజు కుమార్ తులా రాజేందర్ లకు కుమార్ వాకర్ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

### ఘనంగా మాజీ మంత్రి మల్లారెడ్డి జన్మదిన వేడుకలు



**మేడ్చల్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేలల కృషి చేస్తున్న మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మున్ముందు కూడా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నానని కౌన్సిలర్ తుడుం గణేష్ తెలిపారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని ప్రైమరి హెల్త్ సెంటర్, మేడ్చల్ మండలం ఎల్లంపేట్ గ్రామంలోని దైవాలయం అనాథశ్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ తుడుం గణేష్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తుడుం గణేష్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి విశ్రాంతి అనేదే లేకుండా కృషి చేస్తున్న మల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎంపీగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉండి మేడ్చల్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసిన మహా నాయకుడు మల్లారెడ్డి అని కొనియాడారు. మల్లారెడ్డి పేద ప్రజల ఆరోగ్యం కోసం సిఎంఆర్, మల్లారెడ్డి హాస్పటల్స్ తో ఉచిత వైద్య సేవలు నిర్వహించ్చారని తెలిపారు. అదేవిదంగా పేద విద్యార్థుల కోసం విద్యా సంస్థల్లో విద్య అందిస్తున్నారన్నారు. నాయకులకు, కార్యకర్తలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కరించడంతో పాటు మేడ్చల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సందీప్ గౌడ్, నాగార్జున రెడ్డి, పవన్, నవీన్, జీవరత్నం, నరసింహా, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు రఘు, విద్యార్థి విభాగం అధ్యక్షులు శ్రీనాద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


# పోలీసుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

### రాచకొండ సీపీ సుధీర్ బాబు



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** రాచకొండ పరిధిలో పోలీసు సిబ్బంది సంక్షేమ చర్యలలో భాగంగా రాచకొండ ట్రాఫిక్ వింగ్ సిబ్బందికి 500 తెల్లటి టోపీలను సోమవారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయి సిబ్బంది శ్రేయస్సుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని, రాచకొండ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి ఈ టోపీలు ఒక చిరు ప్రశంస అని, వారికి విధి నిర్వహణ మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయి విధుల నిర్వహణలో ట్రాఫిక్ విభాగ సిబ్బంది రోజువారీ విధుల్లో పడుతున్న ఇబ్బందులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. వాటిపై తక్షణమే స్పందించి ఎండలు, వర్షం నుండి సిబ్బందికి మరింత సౌకర్యాన్నిరక్షణను అందించే ఉద్దేశంతో కొత్తగా రూపొందించిన టోపీలను ట్రాఫిక్ సిబ్బంది అందరికి అందించనున్నారు. గతంలో ట్రాఫిక్ సిబ్బందికి ఇవ్వబడ్డ వైట్ హెల్మెట్ల బరువు సుమారు 365 గ్రాములు కాగా కొత్త ట్రాఫిక్ టోపీల బరువు 165 గ్రాములు మాత్రమే అనగా 200 గ్రాములు తేలిక. తద్వారా రోజువారీ విధుల నిర్వహణలో ఈ టోపీలు సులభంగా ఉపయోగించడం మరింత సౌకర్యవంతంగా ఉంటాయి. ఈ కార్యక్రమంలో డిసిపి శ్రీనివాసులు, ట్రాఫిక్ -II ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అక్షర ప్లానెట్ పాఠశాల ముందు ప్రిన్సిపాల్ ధర్నా




**తూప్రాన్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** మున్సిపల్ కేంద్రమైన తూప్రాన్ లోని అక్షర ప్లానెట్ పాఠశాల ప్రిన్సిపల్ శాలినీకి గత మూడు నెలలుగా జీతం ఇవ్వక పోవడంతో తాను అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఈ విషయంపై యాజమాన్యానికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయడం లేదని ఏ ఒక్కరు స్పందించడం లేదని స్కూల్ ముందు ఆమె నిరసన వ్యక్తం చేశారు. అక్షర ప్లానెట్ స్కూల్ ప్రిన్సిపాల్ గా మార్చిలో జాయిన్ అయ్యానని నిరంతరం పాఠశాలను తన పాఠశాలగా చూసుకున్నానని మూడు నెలలైన ఫోన్ చేసినా ఎలాంటి సమాధానం రాక పోవడంతో పాఠశాలకు రావడం లేదన్నారు. యాజమాన్యాన్ని వాట్సాప్ లో మెసేజ్ పెట్టడంతో తనకు మూడు నెలలు జీతం ఇవ్వాలని కోరగా వారు నెలలో జీతం ఇస్తేనే పనిచేస్తానని కరాకంటిగా చెప్పినట్లు ఆమె తెలిపారు. ఫోన్ చేయగా చేయగా రెండు నెలలవి పంపించారని, ఇంకా నెల 10 రోజుల జీతంకై వారు చెప్పిన ఏ ఒక్క వాయిదాకు ఇవ్వక పోవడంతో పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ఇన్చార్జి వివరణ ఈవిషయంపై పాఠశాల ఇన్చార్జి స్రవంతిని వివరణ అడగగా ఆమెకు నెల పది రోజుల జీతం ఇచ్చేది వాస్తవమేనని పాఠశాలకు రావడం లేదని, ఈ విషయంపై యాజమాన్యానికి చెప్పగా జీతం పంపిస్తామని చెప్పారని చెప్పారు.

# ఉప్పల్ ట్రస్మా ప్రధాన కార్యదర్శిగా విజేందర్ రెడ్డి




**ఉప్పల్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** ఉప్పల్ మండల్ ట్రస్మా ప్రధాన కార్యదర్శిగా పదవికి ట్రస్మా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు జే నాగరాజ్ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో బాణాల విజయేందర్ రెడ్డిని ట్రస్మా ఉప్పల్ మండల ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా మండల ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఆర్గనైజింగ్ సెక్రటరీగా జాన్సన్ జాన్ మాథ్యూ, జాయింట్ సెక్రటరీగా నిరాజ్ గౌడ్ ఎన్నుకో బడ్డారు. నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డ బాణాల విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తు మా పరిధిలోని ప్రతీ పాఠశాల గౌరవాన్ని అత్యున్నత స్థాయికి చెరుస్తానని తెలియజేశారు. ట్రస్మా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రెసిడెంట్ జే నాగరాజు మాట్లాడుతూ నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బాణాల విజయేందర్ రెడ్డి కి హృదయపూర్వక శుభాకాంక్షలు ఈ ఎన్నికలలో ఉప్పల్ ట్రస్మా కోశాధికారిగా పనిచేస్తున్న ఎండి జహంగీర్ తన పూర్తి సహాయ సహకారాలు అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. బడ్జెట్ ప్రైవేట్ పాఠశాల సమస్యలపై పూర్తి సమయాన్ని కేటాయించి పరిష్కరించాలని కోరారు. ట్రస్మా ఉప్పల్ మండల్ ప్రెసిడెంట్ ధన్ సాగర్ మాట్లాడుతూ నూతన ప్రధాన కార్యదర్శి ఎన్నుకోబడ్డ బాణాల విజయేందర్ రెడ్డి బడ్జెట్ ప్రవేటు పాఠశాలలో చేయుటకు కృషి చేస్తారని ఆశిస్తున్నా అన్నారు. వారు ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం ట్రస్మా ఉప్పల్ మండలంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ ఎన్నికలలో ఎలక్షన్ ఆఫీసర్ గా మేడ్చల్ మల్కాజ్గిరి ట్రస్మా ప్రెసిడెంట్ జే. నాగరాజు వ్యవహరించారు. అలాగే షేక్ మదర్ ఎండి స్టేట్ జాయింట్ సెక్రెటరీ, డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సతీష్ పిఆర్ఎస్, డిస్టిక్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి ఇస్మాయిల్, డిస్టిక్ ఈసీ మెంబర్స్ పి సత్యనారాయణ, ట్రస్మా ఉప్పల్ ప్రెసిడెంట్ బి.ధన్ సాగర్, ఉప్పల్ ట్రస్మా ట్రెజరర్ ఎండి తస్మా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇన్ శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ ఐవి రెడ్డి జాయింట్ సెక్రెటరీ కె ప్రవీణ్ కుమార్ జాయింట్ సెక్రటరీ లక్ష్మీ దేవమ్మ ఉప్పల్ అందరు పాల్గొని ఎన్నికలను విజయవంతం చేశారు.

# మంత్రి ఉత్తమ్ పై.. బిఆర్ఎస్ నేతలవి చౌకబారు విమర్శలు



### అనంతగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి

**అనంతగిరి, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** కోదాడ నియోజకవర్గంలోని ముంపు గురైన ప్రతి గ్రామాన్ని సందర్శించి వారి సమస్యలను తానే స్వయంగా తెలుసుకొని ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరగని ఇంత పెద్ద వరద విపత్తుని తక్కువ సమయంలో పరిష్కరించి అందరికి ఆదర్శంగా నిలిచిన పద్మావతి రెడ్డి పై బిఆర్ఎస్ నాయకులు చేసే విమర్శలను కోదాడ ప్రజలందరూ గమనించారు నిత్యవసర వస్తువులు ముంపు గురైన అన్ని గ్రామాలలో తక్షణమే పంపించి వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చేశారు. అదేవిధంగా గొండ్రియాల గ్రామంలో ముంపు కి గురైన ప్రతి కుటుంబానికి ఐదు రోజులు భోజనాల ఏర్పాటు చేయమని అధికారులకు సూచించడం జరిగింది అంతేకాక ప్రధానమైన విద్యుత్ సమస్యలను విద్యుత్ అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ విద్యుత్ అందించి ఎక్కడ ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయడం జరిగింది. బిఆర్ఎస్ నాయకులు కోదాడ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చేసిన విమర్శలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. మిమ్మల్ని కోదాడ ప్రజలు నమ్మే పరిస్థితి లేరని అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి దేగ కొండయ్య ముత్తినేని కోటేశ్వరావు సత్యనారాయణ రెడ్డి. ఈదుల కృష్ణయ్య వెంపటి వెంకటేశ్వరరావు జొన్నలగడ్డ కోటేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు పుష్ కార్ట్స్ పంపిణీ




**అంబర్ పేట, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ లో పారిశుద్ధ్య పనులను మరింతగా మెరుగు పరిచే దిశగా సోమవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పారిశుద్ధ కార్మికులకు పుష్ కార్ట్స్ (చెత్త సేకరణ ట్రాలీలు) లను అందజేశారు. అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత, యు సి డి అధికారి రజితలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డుపై ఉన్న చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేందుకు ఈ ట్రాలీలు పారిశుద్ధ కార్మికులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## వినాయక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి

### పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్



**మౌలాలి, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మీర్పెట్ హెచ్ బి కాలనీ డివిజన్ లక్ష్మీనగర్, ఇంద్రనగర్ ఫేజ్-2 కాలనీల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుల మండపాలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కంటెస్టెడ్ ఎంపీ రాగిడి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ లతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్ లను ముఖ్య అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, సంక్షేమ సంఘం ప్రతినిధులు రామోహన్ రావు, కోటిరెడ్డి, రాజారెడ్డి, సదానందం, సతీష్, భూక్యా కాళే, శోభ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి హనుమాన్ యూత్ పూజలు



**మేడ్చల్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటి పరిధిలోని 4వ వార్డు కిష్టాపూర్ వీకర్ సెక్షన్ కాలనీ లో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో భారీ గణనాధుని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా వినాయకునికి హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ భాస్కర్ ముదిరాజ్ మాట్లాడుతూ తమ కాలనీలో యూత్ సభ్యుల ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుండి గణనాధుని ప్రతిష్టించడం జరుగుతుందని తెలిపారు. వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు భాస్కర్ ముదిరాజ్, శ్యామ్, రాజు, ఎల్లేష్,విక్రమ్, వినయ్, మనోజ్, తేజ,వెంకటేష్,పవన్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న నృత్య ఉత్సవాలు



**అంబర్ పేట, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** కళానృత్య నికేతన్ కూచిపూడి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నాట్య ఉత్సవాలు ఉల్లాసంగా సాగాయి. ప్రతియేటా వినాయక చవితి పండుగ నేపథ్యంలో నిర్వహించే ఈ సంబరాలు లలితా నగర్ కాలనిలోని శ్రీ విజయ గణపతి ఆలయ మండపంలో రెండు రోజుల పాటు ఆద్యంతం కన్నులపండువగా జరిగిన సోమవారం ముగిశాయి. తొలిరోజు సీనియర్స్, రెండవ రోజు జూనియర్స్ విభాగాల్లో వివిధ రకాల నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. తాండవ నృత్యకరి, జతిస్వరం, భజమానసం, పరమాపురుషుడు, అదివో అల్లదివో సహ శ్రీరాముని సంపూర్ణ కథాసారాన్ని వివరిస్తూ సాగిన రామాయణం వంటి మొత్తం పదిహేనుకు పైగా నృత్య రూపకాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కళా నృత్య నికేతన్ కూచిపూడి అకాడమీ డైరెక్టర్ బిందు అభినయ్, నాట్య గురువు కీర్తనల నేతృత్వంలో సాగిన రెండు రోజుల ప్రదర్శనల అనంతరం విద్యార్థులకు జ్ఞాపికలు అందించారు. విద్యార్దులు, వారి తల్లిదండ్రులు, అదిక సంఖ్యలో స్థానిక ప్రజలు, విజయ గణపతి ఆలయ నిర్వాహకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిజెఆర్ఎస్ మండల కన్వీనర్ గా సంజీవ్



**నారాయణఖేడ్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** నియోజకవర్గం బహుజన రాజ్యాధికార సమితి బి జె ఆర్ ఎస్ మనూర్ మండల కన్వీనర్ గా సంజీవ్ కు వ్యవస్థపక రాష్ట్ర కన్వీనర్ గా అలిగే జీవన్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతు బీసీ.ఎ.స్సీ ఎస్టి మైనార్టీ అగ్రకుల పేదలకు రాజ్యాధికారమే లక్ష్యంగా గౌరవ న్యాయ వాది జీవన్ నాయకత్వంలో పూలె అంబేద్కర్, కాన్షిరాం ఆశయ సాధనకై పోరాటం కొనసాగిస్తానని ఈ అవకాశం కల్పించిన నందున అందరికి అండగా ఉంటానని తెలిపారు.

# బిజెపి సభ్యత్వాన్ని ప్రారంభించిన నరసయ్య గౌడ్



**వరంగల్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని మహేశ్వరి గార్డెన్స్ లో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం-2024 ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ బూర నర్సయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ 2047 లోపు భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడం, బీజేపీ తోనే సాధ్యమని బిజెపి నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వగురువు భారత ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో, బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా మార్గదర్శనంలో కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి నాయకత్వంలో జాతీయ స్థాయి నుంచి ప్రతి రాష్టం, నగరం, గ్రామం, బూత్ స్థాయి వరకు పార్టీని మరింత విస్తరించేలా వరంగల్ జిల్లాలో చెప్పట్టడం జరిగిందని పేర్కొన్నారు. 18 కోట్ల మంది సభ్యులతో ప్రపంచంలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. ఈ దేశాన్ని అభివృద్ధిలో, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న నరేంద్ర మోడి నాయకత్వంలో భారతీయ జనతా పార్టీలో సభ్యులమవుదాం. వికసిత భారతన్ని నిర్మిద్దాం. ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరితో సభ్యత్వం చేయించాల్సిన బాధ్యత కార్యకర్తల పై ఉందని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సభ్యత్వ సహా ప్రముఖ్ మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, సభ్యత్వ జిల్లా ఇన్చార్జి పాపారావు, సభ్యత్వ సహా ఇన్చార్జి పాపన్న, మాజీ శాసనసభ్యులు రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్, మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ కుసుమ సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, జిల్లా పదాధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ మోర్చ నాయకులు, మండల డివిజన్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్త అశ్వినికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యేలు



**కారేపల్లి, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** ఇటీవల వరద ముంపులో ప్రాణాలు వదిలిన భారత యువ శాస్త్రవేత్త డాక్టర్ అశ్విని, తండ్రి మోతిలాల్ కుటుంబాన్ని సోమవారం వైరా మాజీ ఎమ్మెల్యే లు లావుడియా రాములు నాయక్, బాణోత్ చంద్రవతి గంగారం తాండలోని దశ దిన కార్యక్రమంలో వారు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సంధర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ ఇక్రిసాట్ లో వ్యవసాయ శాస్త్రవేత్తగా విధులు నిర్వహిస్తున్న గిరిజన బిడ్డ డాక్టర్ అశ్విని, చత్తీస్గడ్, రాయపూర్ లో వ్యవసాయ శాస్త్రవేత్తల సదస్సుకు పాల్గొనడానికి వెళ్తున్న క్రమంలో పురుషోత్తమ గూడెం దగ్గర వరద ముంపులో ప్రాణాలు పోవడం చాలా బాధాకరమని, అశ్విని లాంటి అత్యంత ప్రతిభ, నైపుణ్యం గల శాస్త్రవేత్త, నిపుణులను కోల్పోవడం దేశానికే నష్టమని అన్నారు.ముందుగా తండ్రి, కూతురు చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం రాములు నాయక్ కొంత ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి మద్దతుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అజ్మీర వీరన్న,వాంకుడొత్ నరేష్, జూపల్లి రాము, జాన్ నాయక్,మోహన్,బన్సీ లాల్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి గౌసుద్దీన్ సాయం



**కారేపల్లి, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** బాధిత కుటుంబానికి గౌసుద్దీన్ ఆపన్న హస్తం అందించారు వారం రోజులు గా కురుస్తున్న భారీ వర్షాల వల్ల కారేపల్లి మండలం భరత్ నగర్ కాలనీకి చెందిన చలివేంద్రం లక్ష్మినారాయణ ఇల్లు కూలిపోయింది. దాంతో ఆ కుటుంబం నిరాశ్రయులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసు ద్దీన్ బాధితులకు అండగా నేనున్నానంటూ వారి వద్దకు వెళ్లి ఆర్థిక సాయం అందించారు. ఆపద సమయంలో తమను ఆదుకున్న జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ మానవత్వం పరిమళించిన మంచి మనసు కు ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీలుల్లా ఖాన్ చెవుల అనిల్ కుమార్ ఉదయ్ నరేష్ అబ్దుల్వాయిబ్ కాంతయ్య సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రామంతపురంలో వినాయక నిమజ్జనాలు



**రామంతాపూర్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** రామంతపూర్ వార్డ్ ఆఫీసులో పర్యావరణానికి అనుగుణంగా మట్టి వినాయకుడు మూడు రోజులు పూజలు అందుకొని సోమవారం రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు సమర్పించి వైభవంగా డివిజన్ నాయకులు భక్తి శ్రద్ధలతో సోమవారం గణనాథున్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బండారు వెంకటరావు త పాటు డివిజన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్



**విశాఖపట్నం, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** విశాఖలో వినాయక నిమజ్జనాలు సోమవారం నుంచి ఊపందుకోనున్నాయి. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్ వినయ్ కుమార్ అదనప కమిషనర్ దివ్య రమణమూర్తి, స్వామి బీచ్ రోడ్ లో డస్ట్ బిన్లు ఏర్పాటు చేశామన్నారు. సాగర్ తీరం కలుషితం కాకుండా వినాయక నిమజ్జనం చేయాలని పిలుపునిచ్చారు. వ్యర్థాలను డస్ట్ బిన్ లో వేయాలని ప్లాస్టిక్ సామాగ్రి సముద్రంలో వేయవద్దని తెలిపారు.

## లంబోదరుడి ఆశీస్సులతో దేశం సుభిక్షంగా ఉండాలి

### చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**బాలాపూర్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** లంబోదరుడు ఆశీస్సులతో దేశం సుభిక్షంగా ఉండాలని చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ప్రఖ్యాతిగాంచిన బాలాపూర్ వినాయకుణ్ణి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు కమిటీ నిర్వాహకులు స్వాగతం పలికి శాలువా కప్పి సత్కరించి పూజా లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నరసింహా రెడ్డి, కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, బడంగ్ పెట్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, గాజుల మధు, చెవ్వ శ్రవణ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

### ఈనెల 17న అమరవీరుల సభ

### సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



**ఖమ్మం, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 11 నుంచి 17 వరకు జిల్లాలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.వారోత్సవాల్లో భాగంగా ఈనెల 11న ఖమ్మల పాత బస్టాండ్ గిరిప్రసాద్ విగ్రహం వద్ద నివాళు లర్పించడం, చిమ్మపుడి,పాపటపల్లి గ్రామాల్లో కామ్రేడ్ రాజాబ్ అలీ విగ్రహం వద్ద నివాళులర్పించడం జరుగుతుందని పోటు ప్రసాద్ తెలిపారు. ఈనెల 13న ఖమ్మం రూరల్ మండలం యం.వెంకటాయపాలెం గ్రామంలో కామ్రేడ్ గంగవరపు శ్రీనివాసరావు విగ్రహం వద్ద నివాళులర్పించడం, తిరుమలాయ పాలెం మండలం కొక్కిరేణిలో కామ్రేడ్ చావా వెంకటేశ్వరరావు విగ్రహం వద్ద,నేలకొండపల్లిలో కామ్రేడ్ కర్నాటి కృష్ణయ్య స్తూపం వద్ద, ముదిగొండ మండలం గోకినేపల్లిలో కామ్రేడ్ మచ్చా వీరయ్య, కామ్రేడ్ యర్రమనేని వెంకటనర్సయ్య స్తూపాల వద్ద నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 14న చింతకాని మండలం పొద్దుటూరులో కామ్రేడ్ తాళ్లపల్లి రాములు విగ్రహం వద్ద ఇతర అమర వీరుల స్తూపాల వద్ద నివాళులర్పించడం జరుగుతుందన్నారు. బోనకల్ మండలం గోవిందాపురంలో అమర వీరుల స్తూపం వద్ద, చిరునోముల గ్రామంలో కామ్రేడ్ రావెళ్ల జానకి రామయ్య స్తూపం వద్ద నివాళు లర్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 18న బోనకల్ మండలం బ్రాహ్మణపల్లిలో అమర వీరుల స్తూపం వద్ద,మధిరలోని కామ్రేడ్ వాసిరెడ్డి వెంకటపతి స్తూపం వద్ద నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 16న తనికెళ్లలో కామ్రేడ్ గడల సీతారామయ్య స్తూపం వద్ద, కొణిజర్ల మండలం కేంద్రంలో కామ్రేడ్ దొండపాటి వెంకటయ్య స్తూపం వద్ద నివాళులర్పించడం జరుగుతుందన్నారు.ఈనెల 17న ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో తెలంగాణ సాయుధ పోరాట అమర వీరుల జిల్లా సభ జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ వారోత్సవాల్లో జిల్లా కార్యవర్గ సభ్యులు, సమితి సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, ఆయా ప్రాంతాలలోని నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పోటు ప్రసాద్ తెలిపారు.

# వరద ఉధృతిని పరిశీలించిన ఎమ్మెల్యే

### ఈ వరదలకు గత ప్రభుత్వ అసమర్థతే కారణం: ఎమ్మెల్యే నల్లమిల్లి



**పెదపూడి, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం అచ్యుతపురత్రయం బ్రిడ్జ్ వద్ద గత పదిహేను రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఏలేరు డ్రైన్ లో వరద ఉధృతిని, తూడును అధికారులతో కలసి సోమవారం అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో రైతును గాలికి వదిలేసి కెనాల్ వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని ఎక్కడకక్కడ చెత్త పేరుకుపోయి నీళ్లు ప్రవహించడానికి అడ్డుపడుతున్నాయని అందుకే వర్షం వచ్చినప్పుడు సరిగా లేనందు వల్ల పంట పొలాల్లోకి నీళ్లు వచ్చి భారీ నష్టం జరుగుతుందని గత పాలనలో ఐదు సంవత్సరాలలోనూ ఒక్కసారి కూడా పూడికలు తీయడం గాని కాలులను సరి చేయడం గాని అక్రమ కట్టడాలను తొలగించడం గాని ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడంతో ఈ వరదల వల్ల బీభత్సం జరుగుతుందని ఆయన అన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ వారికి ఫోన్ చేసి ఏలేరు డ్రైన్ అత్యుతపురత్రయం బ్రిడ్జ్ వద్ద ఉన్న తూడును తొలగించాలని, మేడలైన్ బ్రిడ్జ్ వద్ద పూడికను తొలగించాలని కోరారు. లేనిపక్షంలో వరద ఉధృతి వలన ముంపుకు గురైయే ప్రమాదం ఉందని ఫోన్ లో కలెక్టర్ కు తెలియచేయగా సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ వెంటనే మేడలైన్ బ్రిడ్జ్ వద్ద పూడికతీత పనులు చేపడతామని, అత్యుతపురత్రయం బ్రిడ్జ్ వద్ద తూడును తొలగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఎం మోటార్ సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

- బునాది గాని కాలువ ద్వారా గోదావరి జలాలను అందించాలి లిమూసీ ప్రక్షాళన చేయాలని డిమాండ్
- సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి



**వలిగొండ, సెప్టెంబరు 9 (నిఘా న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రంలో బునాదిగాని కాలువకు నిధులు మంజూరు చేసి వెంటనే పూర్తి చేయాలని,బునాది గాని కాలువ ద్వారా గోదావరి జలాలను అందించాలని, మూసీ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఈనెల 10,11 తేదీల్లో చేపట్టిన మోటార్ సైకిల్ యాత్రను,కలెక్టరేట్ మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. సోమవారం మోటార్ సైకిల్ యాత్రకు సంబంధించిన కరపత్రాలు సుంకిశాల గ్రామంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006లో ప్రారంభమైన బునాది గాని కాలువ 18 సంవత్సరాలు గడుస్తున్న కాలువను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించే విషయంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. బీబీ నగర్ మండలం మక్తాఅనంతారం నుండి వలిగొండ మండలం పహిల్వాన్ పురం మీదుగా అడ్డగుడూర్ మండలం ధర్మారం వరకు 98.64 కీ. మీ కాలువ తీయాల్సి ఉండగా కేవలం 34 కిలోమీటర్లు మాత్రమే పనులు జరిగాయన్నారు. కాలువ పరిధిలోని 259 కాల్వర్టులు, బ్రిడ్జిలు అవసరం ఉండగా కేవలం 33 మాత్రమే నిర్మించారని 18 ఏండ్లుగా కేవలం 33 కోట్ల పని జరిగిందన్నారు. పనులు పూర్తి కావడానికి 260 కోట్ల ప్రతిపాదనలు ఉంటే నిధుల మంజూరిలో తీవ్రమైన జాప్యం జరుగుతోందని విమర్శించారు ఈ కాలువ పూర్తి చేయడం వల్ల 25 వేల ఎకరాల విస్తీర్ణంలో పంటలు పుష్కలంగా పండుతాయని అన్నారు ప్రభుత్వం ఎమ్మెల్యేలు ,ఎంపీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేసి పహిల్వాన్ పురం గ్రామంలో ఉన్న బునాది గాని చెరువును మినీ రిజర్వాయర్ గా మార్చి వలిగొండ మండల పరిసర గ్రామాల మీదుగా అడ్డ గూడూరు మండలం ధర్మారం వరకు వెంటనే సాగుకు నిరందించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా జిల్లా పరిధిలోని నిర్మితమౌతున్న బస్వాపూర్ రిజార్వాయర్ కు నిరందించే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా బునాది గాని,దర్మారెడ్డి పల్లి,భీమలింగం,పిలాయపల్లి,ఆసీఫ్ నహార్ కాలువలకు గోదావరి జలాలను అందించాలని సిపిఎం నిర్వహించే ఈ మోటార్ సైకిల్ యాత్ర,కలెక్టరేట్ మహాధర్నాలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, సిపిఎం నాయకులు పైళ్ల ఉపేందర్ రెడ్డి,మంగ బాలయ్య,పోలేపల్లి పెద్ద స్వామి,కాటేపల్లి పాండు, చెరుకు స్వామి, సత్తయ్య, మంగ పాండు, పోలేపల్లి ఉప్పలయ్య, వేముల రాములు, మంగ శ్రీనివాస్, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

# ఈర్లదిన్నెలో టీటీడీ ధార్మిక కార్యక్రమాలు

### డాక్టర్.మల్లు వేంకటరెడ్డి



**కౌతాలం, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కౌతాలం మండలం, ఈర్లదిన్నె గ్రామం లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు జయదేవానంద స్వామీజీచే మంగళవారం నుండి శుక్రవారం వరకు మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక భజన మండలి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు న్యాయకంటి భీమిరెడ్డి, శ్రీవారి సేవకులు ఆర్.సోమిరెడ్డి, కందుస్వామి, జి.మధుసూధన రెడ్డి, వి.ఉమేశ్ స్వామి, హెచ్.లక్ష్మీరెడ్డి, బి.లింగన్న, కె.రాఘవ రెడ్డి, కె.వీరేశ్, సి.బుసప్ప, బి.ఈరన్న, జి.ప్రహ్లాద రెడ్డి, బి.నరసయ్య, యం.ఉసేని, బి.జంగఉసేని, ఎన్.లక్ష్మీకాంత రెడ్డి, సి.వి.గిరిస్వామి, కె.జనార్ధన్ రెడ్డి, కె.దశరథ రెడ్డి, బి.వెంకోబ, పి.మౌళాలి, యం.నర్సన్న, యం.అలంషా, కె.సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

## యువ శాస్త్రవేత్త మరణం తీరని లోటు

### మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ నివాళి



**కారేపల్లి, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** ఇటీవల వరద ముంపులో ప్రాణాలు వదిలిన భారత యువ శాస్త్రవేత్త డాక్టర్ అశ్విని, తండ్రి మోతిలాల్ కుటుంబాన్ని నివాళులర్పించారు. ఇక్రిసాట్ లో వ్యవసాయ శాస్త్రవేత్తగా విధులు నిర్వహిస్తున్న గిరిజన బిడ్డ డాక్టర్ అశ్విని, చత్తీస్గడ్, రాయపూర్ లో వ్యవసాయ శాస్త్రవేత్తల సదస్సుకు పాల్గొనడానికి వెళ్తున్న తరుణంలో పురుషోత్తమ గూడెం దగ్గర వరద ముంపులో ప్రాణాలు పోవడం చాలా బాధాకరమని,అశ్విని లాంటి అత్యంత ప్రతిభ, నైపుణ్యం గల శాస్త్రవేత్త, నిపుణులను కోల్పోవడం దేశానికే నష్టమని అన్నారు. ముందుగా తండ్రి, కూతురు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్ హనుమకొండ రమేష్ బండారి ప్రభాకర్ ఇస్లావత్ బన్సీలాల్ లకావత్ లక్ష్మణ్ షేక్ గౌసుద్దీన్ సోమందల నాగరాజ్ కందుల సామీలు బానోతు రాజేష్ ధరావత్ వికాస్ భూక్య చందు ఖలీల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ చౌరస్తాలో మహా అన్నదానం



**పాలకుర్తి, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో గుడివాడ విఘ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్సై.C.లింగారెడ్డి, ఆర్ ఐ రాకేష్ మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,"అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, ఆధ్యాత్మిక చింతన, ప్రజా సేవలో ఆనందాన్ని పొందవచ్చు అన్నారు పూర్తి భక్తుల విరాలాలతో ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులను, కమిటీ సభ్యులను అభినందించారు.దాదాపు 3500 మంది ఈ అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మారం శ్రీనివాస్, చైర్మెన్ గంగు.రఘు శర్మ, అధ్యక్షులు చిదురాల మహేందర్, ప్రధాన కార్యదర్శి కందుకూరి రాజేంద్రచారి,తాళ్ల రామకృష్ణ బొమ్మిషెట్టి యెల్లేష్, కాటబత్తిని రమేష్, రేపాల అశోక్, ఆకుల నాగరాజు, తాళ్ల రామకృష్ణ, మహేందర్,వారితో పాటు కమిటీ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## పోతన సాహిత్య వేదిక ఆధ్వర్యంలో కాళోజీ జయంతి



**పాలకుర్తి, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెరలో ప్రజాకవి కాలోజీ నారాయణరావు జయంతి వేడుకలు, తెలంగాణ భాషా దినోత్సవాన్ని పోతన గ్రంథాలయంలో పోతన సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోతన సాహిత్య కళావేదిక అధ్యక్ష కార్యదర్శులు, మాన్యపు భుజేందర్, దేవసాని ఉపేందర్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, మాట్లాడుతూ తెలంగాణ తొలి పొద్దు కాళోజి, అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి, అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడు అని సగర్వంగా చాటిన గొప్ప ప్రజా కవి కాళోజి అని, తెలంగాణ భాష యాస కోసం శ్రమించిన అక్షర శిఖరం కాలోజీ నారాయణరావు, నేటి మేధావులంతా కాళోజీలు అయితే ప్రజల కడగండ్లు కష్టాలు కొంతైనా తప్పేవేమో అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భార్గవ్ గౌడ్, జగదీష్, రాకేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ రావూరి అజయ్ కుమార్ ద్వితీయ వర్ధంతి

**పామర్రు, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** మొవ్వ మండలం చినముత్తేవి గ్రామంలో ఆదర్శ కమ్యూనిస్టు, కార్మిక నాయకులు కామ్రేడ్ రావూరి అజయ్ కుమార్ ద్వితీయ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అజయకుమార్ చిత్రపటానికి మాగంటి హరిబాబు పూల దండ వేసి నివాళులు అర్పించారు. సిపిఎం పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతు అజయ్ కుమార్ బ్యాంకు ఉద్యోగిగా చేస్తూ యూనియన్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం, అలాగే రైతు సమస్యల కోసం, ప్రజాసమస్యల కోసం చేసిన పోరాట స్ఫూర్తిని మనం చూపాలని అప్పుడే అయన ఆశయాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు, జిల్లా కార్యదర్శి పి.రంగారావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, అజయ్ కుమార్ అన్నయ్య కుమారుడు రావూరి రమేష్, జిల్లా పార్టీ నాయకులు వాకా రామచంద్రరావు, వై.మధు, మాదాల. వెంకటేశ్వరరావు అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

-రామంతపూర్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):

## రామ బాణానికి కార్పొరేటర్ సింధు పూజలు



**భారతి నగర్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయ్ కాలనీలో గల కాన్యక పరమేశ్వరి ఆలయం లో "రామ బాణము" కు కార్పొరేటర్ సింధు రెడ్డి పూజలు చేశారు. ఈ రామ బాణము అయోధ్య నివాసి చల్లా శ్రీనివాస శాస్త్రి రామేశ్వరం నుండి అయోధ్య వరకు పాదయాత్రగా తీసుకు వెళుతూ ఊరు వాడలలో భక్తుల దర్శనార్థమై వీలున్న ప్రదేశాల్లో ఉంచుతున్నారు. దానిలో భాగంగా ఆ వెండి కోదండము, బాణం డివిజన్ లోగల కన్యకా పరమేశ్వరి ఆలయంలో భక్తుల దర్శనార్థం తీసుకొని రావడం జరిగింది. ఈ సందర్భంగా శాస్త్రిని కార్పొరేటర్ అభినందించారు. భక్తులందరూ ఈ పవిత్ర అవకాశాన్ని వినియోగించుకోవాలని కార్పొరేటర్ సింధు రెడ్డి కోరారు.

## విఘ్నాలు తొలిగించి మంచిని వినాయకుడు



**సూర్యాపేట, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** వినాయకుణ్ణి పూజించుట వల్ల విఘ్నాలు తొలిగి మంచి జరుగుతుంది అన్నారు. అట్టి వినాయకుణ్ణి భక్తి శ్రేద్ధలతో పూజించాలని మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది ,అధికారులు కలసి ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వొద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇ.ఇ.ఎం .కిరణ్ డి.ఇ. సత్యారావు, జూనియర్ అసిస్టెంట్ ఎండీ. గౌసుద్దీన్, ఎస్.ఎస్ .ఆర్ .ప్రసాద్,ఇండ్ల మనోజ్, సీనియర్ అసిస్టెంట్ ఎస్. మాధవి, పార్వతమ్మ ,రేణుక సిఏచ్ .పద్మ ,చెరుకు వేణు, నర్సింగ్ హరీష్, నాగరాజు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి మార్గదర్శకుడు ఉపాధ్యాయుడు

### వనపర్తి జిల్లా రంగస్థల కళాకారుల సంఘం



**పెబ్బేరు, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** ఉపాధ్యాయుడు సమాజంలో ఉన్నతమైన విలువలను నేర్పే మార్గదర్శి అని వనపర్తి జిల్లా రంగస్థల కళాకారుల సంఘం నాయకులు ఉమామహేశ్ సర్వారెడ్డి అన్నారు. స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డ్ గ్రహీత పలుస శంకర్ గౌడ్ ను సోమవారం పెబ్బేరు పట్టణంలో జిల్లా కళాకారుల సంఘం పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్ర మైనదని తమ జీవిత కాలంలో ఎంతో మందిని తీర్చి దిద్ది జ్ఞానవంతులుగా చేస్తారని అలా ఉత్తమ సేవలందించిన వారికి మంచి గుర్తింపుతో పాటు అవార్డులు లభిస్తాయని అన్నారు. శంకర్ గౌడ్ విద్యార్థులకు ఉత్తమ బోధన చేయడమే కాక వారిలో నైతిక విలువలను పెంపొందించే దిశలో కృషి చేశారని కొనియాడారు. పలుస శంకర్ గౌడ్ ప్రస్తుతం మండలంలోని యాపర్ల జడ్పీ హైస్కూల్ లో హెచ్ ఎమ్ గా పని చేస్తున్నారు. కళాకారులు శంకర్ గౌడ్ ను శాలువా పూలమాల జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈనాటి కార్యక్రమంలో పెద్దికోట్ల వెంకటేశ్వర్లు, విజయ్,ఈశ్వర్ రెడ్డి,విష్ణు, శివరాం, వెంకటేశ్వర్లు, బండారు శ్రీనివాస్ బైరోజు చంద్ర శేఖర్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కవి కాళోజీ చిరస్మరణీయులు

### పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్



**మేడిపల్లి, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన కాళోజీ జయంతి కార్యక్రమంలో అమర్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజీ రచనలు ఇప్పటికీ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ సాహితీ ప్రస్థానంలో కాళోజీది ప్రత్యేక అధ్యాయమని, ఆయన చిరస్మరణీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ త్రిల్లేశ్వరరావు, మేనేజర్ సుదర్శన్, ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, 2వ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చేతనైతే సాయం చేయండి.. రాజకీయం మాత్రం చేయకండి

- శీనన్న చొరవతో నిర్వాసితులందరికీ డబుల్ ఇళ్లు ఖాయం
- ప్రతిపక్షాలు వరదల పై బురద రాజకీయాలను మానుకోవాలి
- హైడ్రా పెట్టిందే కబ్జాదారుల ఆటకట్టించడానికి
- మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి లివరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ



**ఖమ్మం, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** మంత్రి పొంగులేటి శీనన్న చొరవతో మున్నేరు నిర్వాసితులందరికీ ఇళ్ల స్థలం లేదా డబుల్ బెడ్ రూం ఇళ్లు వస్తాయని, వరదల పై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న బురద రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ప్రవేశపెట్టిందే కబ్జాదారుల ఆటకట్టించడానికి అని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట, జలగం నగర్ లోని వరద బాధితులకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తో కలిసి నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అడ్డగోలు అనుమతులు ఇవ్వడం ద్వారానే అనేక మంది పేదలు ఈనాడు వరద బాధితులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలు ప్రత్యక్షంగా వచ్చి పేదల బాధలను చూసి చేతనైనా సాయం చేయాలని హితవు పలికారు. అంతే తప్ప వరదలను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కల్లెం వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, మాజీ సర్పంచ్ లు బండి జగదీశ్, మద్ది వీరా రెడ్డి,అజ్మీరా అశోక్ నాయక్, సురేష్ నాయక్, మెండె వెంకటేశ్ యాదవ్,అంబటి సుబ్బారావు, తమ్మినేని నవీన్, బానోతు హరి, వెంకట నారాయణ, రానేరు మురళీ, కరాటే వేణు, బానోతు సాయి, గుగులోతు శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# విధులకు ఆలస్యంగా వస్తున్న జలమండలి మేనేజర్

### మంచినీరు డ్రైనేజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్న విజ్ఞాన్ పురి ప్రజలు




**నల్లకుంట, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** జలమండలి ఉన్నతాధికారుల అనుచిత నిర్ణయాలు మంచినీటి వినియోగదారుల పాలిట శాపంగా మారాయి. స్థానికేతరులైన అధికారులను హైదరాబాద్ మహానగరంలోని వివిధ సెక్షన్లకు మేనేజర్లుగా నియమిస్తుండడంతో వినియోగదారులకు సేవలు అందడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే జలమండలి నారాయణగూడ సబ్ డివిజన్ పరిధిలోని విజ్ఞాన్ పూరి సెక్షన్ మేనేజర్ షాకీర్ ను ఉన్నతాధికారులు నెలరోజుల క్రితం బదిలీ చేసి ఆయన స్థానంలో సంగారెడ్డికి చెందిన జనార్దన్ ను కొత్త మేనేజర్ గా నియమించారు. మంజీరా ట్రాన్స్ మిషన్ విభాగంలో పని చేసిన ఆయనను అధికారులు ఇక్కడికి బదిలీ చేశారు. గత ఆరేళ్లుగా ఈ సెక్షన్ మేనేజర్ గా పని చేసిన షాకీర్ ఉత్తమ సేవలందిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే కొత్తగా మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన జనార్ధన్ తమకు అందుబాటులో ఉండడం లేదని పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. కీలకమైన విజ్ఞాన్ పురి సెక్షన్ లో మంచినీరు, డ్రైనేజీ సమస్యలు అధికంగా ఉన్నాయని, తమ సమస్యలు చెప్పుకుందామంటే మేనేజర్ అందుబాటులో ఉండడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు మేనేజర్ సంగారెడ్డి నుంచి వచ్చేసరికే ఉదయం 11 అవుతుందని, దీంతో తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవడంలో పాలుపోవడం లేదని వారు అంటున్నారు. అసలే వర్షాకాలం మంచినీటి కాలుష్యం, డ్రైనేజీ మురుగుతో తాము సతమతమవుతున్నామని, ఈ పరిస్థితుల్లో మేనేజర్ కార్యాలయంలో అందుబాటులో లేకపోవడం మరిన్ని కష్టాలను తెచ్చిపెడుతుందని వినియోగదారులు వాపోతున్నారు. అదేవిధంగా సదరు మేనేజర్ ప్రజా సమస్యలు చెబుదామంటే తమకు కూడా అందుబాటులో ఉండడం లేదని ప్రజా ప్రతినిధులు చెబుతున్నారు.

# వంద ఓట్లతో పోలవరం అభివృద్ధి



### గ్రామ పంచాయతీలకు లక్ష రూపాయల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**వేలేరుపాడు, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ వరద బాధితులకు సహాయం క్రింద 4 కోట్ల రూపాయలు ప్రకటించారు. అందులో వేలేరుపాడు మండలానికి చెందిన కోయిదా, కటుకురు, నార్లవారం, తిరుమలపురం, తా టుకూరు గొమ్ము, రేపకగొమ్ము, రుద్రంకోట పంచాయితీలకు లక్ష రూపాయల చొప్పున ఏడు లక్షల రూపాయల చెక్కులను కొయ్యలగూడెంలోని వేంకటేశ్వర పంక్షన్ హాలులో స్థానిక అధికారులు,మండల జనసేన నాయకులకు అందజేయడం జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రానికి కోటి రూపాయలు,మరియు ఏపీ రాష్ట్రానికి కోటి వరద సహాయం క్రింద సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేయడం జరిగింది. అవి కాకుండా ఆంధ్రప్రదేశ్ లో 400 పంచాయితీలకు లక్షా చొప్పున 4 కోట్లు ప్రకటించడం జరిగింది. ఎక్కడైనా ఎవ్వరికైనా ఆపద వచ్చిందని అంటే ముందు ఉండే వ్యక్తి పవన్ కళ్యాణ్ అని,పార్టీ అధికారంలో లేకపోయినా రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటే వారికి కూడా లక్షల రూపాయలు అందజేశారు. అదేవిదంగా పోలవరం నియోజక వర్గ అభివృద్ధికి ఇప్పటికే 20 కోట్ల రూపాయలు నిధులు కేటాయించడం జరిగింది. రాబోయే రోజుల్లో 100 కోట్లు రూపాయలు తీసుకొచ్చి నియోజక వర్గనీ అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ, జనసేన ప్రధాన కార్యదర్సులు కొవ్వల క్రాంతి కుమార్, మెచినేని సంజయ్, పంచాయితి సెక్రటరీలు దావిద్, రవి, డియల్ పీవో,తహసిల్దార్ చెల్లన్న దొర పాల్గొన్నారు.

## భైరతాబాద్ వినాయకుడి సేవలో నీలం మధు



ఖైరతాబాద్ సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్): ఖైరతాబాద్ గణనాథుడు ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని కాంగ్రెస్ నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని సోమవారం ఖైరతాబాద్ లోని వినాయకుడిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద వినాయకుడిగా ప్రాచుర్యం పొంది, కోరిన కోరికలు తీర్చే గణపతిగా వినాయక నవరాత్రులలో లక్షల మంది భక్తులు ఖైరతాబాద్ గణనాథున్ని దర్శించుకుంటారని తెలిపారు. విఘ్నాధిపతి అయిన ఆ లంబోదరుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ రాజ్ కుమార్, సభ్యులు వీణ, అమీన్ పూర్ కౌన్సిలర్ కొల్లూర్ మల్లేష్, ముకేష్, రాజశేఖర్, వి. నారాయణ రెడ్డి, అశోక్, ఖైరతాబాద్ యూత్ సభ్యులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చిట్లవాడలో బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**వరంగల్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని రంగసాయిపేట లోని బ్రదర్స్ యూత్ అసోసియేషన్ చిట్లవాడలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రుల ఉత్సవాలు భాగంగా సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రదర్స్ యూత్ సభ్యులు శంకేసి భార్గవ్ చిట్ల శ్రావణ్ దాడి హరీష్ రాకేష్ అక్షయ్ ఆకాష్ తరుణ్ పూర్ణచందర్ దేవసాని రజినీకాంత్ గుర్రాల శ్రీనివాస్ చిట్ల మధు విశ్వ తేజ చిట్ల రాజేందర్ సందీప్ భరత్ కుమార్ చిలువేరు రాకేష్ అడుప కౌశిక్ మోసం యశ్వంత్ శంకేసి అర్చన కావేరి మద్ది సాత్విక కాలనీ వాసులు ప్రజలు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాధితులకు ప్రభుత్వ సాయం అందించిన కోట



**మధిర, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** కుండపోత వర్షాల కారణంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఖమ్మం జిల్లాలోని మధిర పలు ప్రాంతాలతో పాటు,భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ఈ క్రమంలో వరద బాధితులకు సహాయం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చింది. అందులో భాగంగానే వరద బాధితులకోసం బియ్యం, నూనె,పప్పు,కారం,ఉప్పుతో కూడిన కిట్టును ప్రభుత్వం తరఫునుంచి మధిర మండల పరిధి దెందుకూరు గ్రామ కార్యదర్శి అనూష తో కలిసి సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ వరద బాధితులు సోమవారం కిట్టును అందించారు. ఈ కార్యక్రమంలో వూట్ల రాంబాబు,అయితం రామయ్య, గంగరాజు, మువ్వా శ్రీనివాసరావు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి పంచాయతీకి లక్ష...

# పవన్ కళ్యాణ్ ప్రకటించిన విరాళం అందజేత

**నరసరావుపేట, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల అకాల వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన గ్రామ పంచాయతీలకు, పల్నాడు జిల్లాలో ఉన్న 15 గ్రామాలకు ఒక్కో గ్రామానికి లక్ష రూపాయల చొప్పున చెక్కుల పంపిణీ చేయాలని జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు సోమవారం పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి నరసరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ సయ్యద్ జిలాని లు గ్రామపంచాయతీలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు జి.వి.ఎస్.ప్రసాద్, పల్నాడు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి షేక్ అద్రుఫ్, వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ రాయల నాగ శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బెల్లంకొండ ఈశ్వర్, పల్నాడు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి అంకమ్మరావు, రొంపిచర్ల మండలం జనసేన పార్టీ అధ్యక్షులు అచ్చుల సాంబశివరావు, గురజాల వాసు రామ్,నారదాసు వెంకటేశ్వర్లు,తెడ్ల వెంకటేశ్వర్లు,తిరుమల శెట్టి శ్రీనివాసరావు, ఆర్ల శ్రీనివాసరావు, సింధూకూరు శ్రీనివాసరావు, నక్క గుర్నాథ్ ఘోష్, జనసేన పార్టీ వీర మహిళలు జక్కా నిర్మల, అంబటి రేణుక, జడ శ్రావణి, నరసరావుపేట పట్టణ జనసేన పార్టీ మహిళా అధ్యక్షురాలు దాసరి శివ లీల, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మల్లెపూల దుర్గకుమారి, జనసేన పార్టీ కార్యకర్తలు సయ్యద్ సుభాని, మధిర ఖాజా, కటారి హేమంత్, కృష్ణం శెట్టి ఏడుకొండలు, దమ్మ వళ్ళం కొండలు, అప్పిశెట్టి లక్ష్మీనారాయణ, రొంపిచర్ల జనసేన పార్టీ యూత్ ప్రెసిడెంట్ సింగరాజు సాయి, రొంపి చర్ల మండలం జనసేన పార్టీ యువ నాయకులు పగడాల రత్తయ్య, రొంపిచర్ల మండలం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రౌతు మల్లయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దిరాల గంగాధర్, తిరుమల కొండ నరసింహారావు, అత్తులూరి సుబ్బు, డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం డెవలప్మెంట్ సొసైటీ అడ్వైజర్ , స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మాజీ ఇంచార్జ్ సభ్యులు ఎస్.కె. జిలాని మాలిక్, నరసరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు సయ్యద్ షబ్బీర్, అహమ్మద్, రామారావు,సింధు శివ, ఫరీద్, సాయిరాం, బెల్లంకొండ కృష్ణ, సాయి చంద్, ఖాసీం, భాను ప్రకాష్, చైతన్య, చావ రవి, రామిశెట్టి రామకృష్ణ, సురేష్, తేజ, విజయ్, గోపి, హనీ సైదా, కొవూరి సంజీవరావు, సయ్యద్ మహబూబ్ సుభాని,పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గంలో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసేన పార్టీ అభిమానులు, కూటమి నాయకులు తదితరులు హాజరై వరద పీడిత పంచాయతీలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టి అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకృతి విపత్తుల కారణంగా ఇటీవల వరదల వల్ల దెబ్బతిన్న పట్టణ, గ్రామీణ ప్రజలకు, వరద బాధితుల సహాయార్థం రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రి సహాయ నిధికి రెండు కోట్ల రూపాయలు సొంత సొమ్మును విరాళంగా అందించటం వారి మానవత్వానికి దాతృత్వానికి నిదర్శనం అన్నారు. అంతే కాకుండా పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా, వరద ముప్పు బారిన పడిన పట్టణ, గ్రామీణ ప్రాంతాల పున నిర్మాణం కోసం ఆర్థిక సహాయంగా సుమారు 400 గ్రామ పంచాయతీలకు ఒక్కొక్క గ్రామానికి ఒక లక్ష రూపాయల చొప్పున 4 కోట్ల రూపాయలు పవన్ కళ్యాణ్ సొంత డబ్బుని విరాళంగా అందించినందుకు, ఇటువంటి గొప్ప నాయకుడికి ప్రతి ఒక్కరూ రుణపడి ఉండాలని కొనియాడారు.






# అభివృద్ధి పనులు కొనసాగించాలని విజ్ఞప్తి

- బీఆర్ఎస్ నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన ఎర్రబెల్లి

**పాలకుర్తి, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని సోమవారం జనగామ జిల్లా కలెక్టర్ కు మాజీ మంత్రి దయాకర్ రావు వినతిపత్రం అందజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రిగా పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యుడిగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో పాలకుర్తి నియోజకవర్గం లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల నుండి 50 పడకలకు పెంచుతూ 1750.00 లక్షలతో మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 నెలలు కావస్తున్న నేటి వరకు కూడా పనులను మొదలు పెట్టలేదు కాబట్టి పాలకుర్తి ప్రజలకు మెరుగైన ఆరోగ్య అవసరాల కోసం ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అట్టి పనులను సత్వరమే మొదలుపెట్టేలా తగు చర్యలు తీసుకోగలరని కోరారు. అలాగే పాలకుర్తి ఎంతో చారిత్రాత్మక, ఆధ్యాత్మిక కేంద్రంగా గల పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, వల్మిడి శ్రీ సీతారామ స్వామి దేవస్థానం, బమ్మెర పోతన ప్రాంగణాలను టూరిజం సర్క్యూట్ గా ఏర్పాటు చేస్తూ దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ప్రజలకు వసతి కల్పించాలని సంకల్పంతో రూపాయలు 25 లక్షలతో టూరిజం హెూటల్ ను మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగింది, పాలకుర్తి మండలంలోని బమ్మెర గ్రామంలో జన్మించిన మహాకవి బమ్మెర పోతన ప్రాంగణాన్ని అభివృద్ధి పరచుటకు రూపాయలు 14 లక్షలు మంజూరు చేసిన పనులు మధ్యలోనే ఆగిపోయాయని తక్షణమే వాటి పనులు మొదలుపెట్టాలని పాలకుర్తి మండలంలోని వల్మిడీ గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పునరుద్ధరణ పనులను అత్యంత వైభవోపేతంగా నిర్మించడం జరిగింది. సమయాభావం వలన కొన్ని పనులు చేయలేకపోయాము. అలాగే పాలకుర్తి నియోజకవర్గం లోని కొడకండ్ల మండల కేంద్రంలోని పద్మశాలీల జీవనోపాధిని దృష్టిలో పెట్టుకొని రూపాయలు 61 లక్షలతో మినీ టెక్స్ టైల్ పార్క్ మంజూరు చేసి, శంకుస్థాపన కూడా చేయడం జరిగింది. ముఖ్యంగా పాలకుర్తి నియోజకవర్గం లోని పాలకుర్తి, దేవరుప్పుల కొడకండ్ల మండలాల్లోని రైతులకు చాలావరకు రుణమాఫీ జరగక అయోమయ స్థితిలో ఉన్నారు. కావున రుణమాఫీ జరగని మిగతా రైతులందరికీ రుణమాఫీ జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే రైతులకు న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకోగలరు పాలకుర్తి నియోజకవర్గం లోని పాలకుర్తి, దేవరప్పుల, కొడకండ్ల మండలాలలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం చెల్లిస్తూ కూలిపోయిన ఇండ్ల బాధితులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు అయ్యేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే రైతులకు, బాధితులకు న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకోగలరని కోరారు. పాలకుర్తి నియోజకవర్గం లోని పాలకుర్తి దేవరుప్పుల కొడకండ్ల మండలంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన ఎస్.డి.ఎఫ్, సి.ఆర్.ఆర్, ఎం.ఆర్.ఆర్ ద్వారా పనులు మంజూరు చేయడం జరిగింది. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 నెలలు కావస్తున్నా నేటి వరకు కూడా ఈ పనులు మొదలు పెట్టలేదు. కావున ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మంజూరైన పనులను సత్వరమే మొదలుపెట్టి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఈ విషయాలను తీసుకెళ్లి సత్వరమే సమస్యలను పరిష్కరించాలని కోరారు.



## జిట్టా బాలకృష్ణకు ఘన నివాళి



**రామడుగు, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** యువత సంక్షేమం కోసం, తెలంగాణ ఏర్పాటు కోసం తన ఆస్తులను రాశులుగా పోసి ఉద్యమాన్ని ఉధృతలు ఊగించిన దిశాలి జీట్టా బాలకృష్ణ రెడ్డి అకాల మరణం పట్ల చింతిస్తూ రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత అలవాల విష్ణు నేతృత్వంలో జాతీయ జెండ చౌరస్తా వద్ద కొవ్వొత్తుల నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళారూపాలను గల్లీ నుంచి ఢిల్లీ వరకు తీసుకువెళ్లిన మేరు నగధీరుడుస్వామి వివేకానంద ఆశయ స్ఫూర్తితో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అదిలాబాద్ నుంచి శ్రీకాకుళం వరకు అన్ని యువజన సంఘాలను ఏకం చేసి యువత సంక్షేమం కోసంఎన్నో కార్యక్రమాలు నిర్వహించిన యుగపురుషుడు జీట్టా బాలకృష్ణ రెడ్డి అని ప్రశంసించారు. వారి అకాల మరణం పట్ల చింతిస్తూ వారు యువత సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం వారు చేసినటువంటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల ప్రతినిధులు, యువకులు, మాజి ప్రజా ప్రతినిధులు జిట్టా అభిమానులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కండ్రికలో వరద బాధితులకు అన్నదానం



**విజయవాడ, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** విజయవాడ 64 వ డివిజన్ కండ్రికలో వరద బాధితులకు వరసుగా మూడవ రోజు తాత మనవడు ఫ్రెండ్స్ సర్కిల్, బాబాయ్ అబ్బాయ్ యూత్, ఆధ్వర్యంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ఇతర దాతల సహకారంతో 4 వేల మందికి బోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని సెంట్రల్ శాసన సభ్యులు బోండా ఉమా టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ముఖ్య అతిధులుగా వచ్చి భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ ఈ విపత్తు సమయంలో ముఖ్యమంత్రిగా రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం ఆలోచించే చంద్రబాబు నాయుడు కాకుండా మరోకరు వుండి వుంటే విజయవాడ నగరంతో పాటు నగరవాసుల పరిస్థితి చాలా భయకరంగా తయారై వుండేదని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఈ విపత్తును ఎదుర్కోవటం ముఖ్య మంత్రి చంద్రబాబు వల్లే సాధ్యం అయిందని మరొకరి వల్ల సాధ్యం అయ్యేది కాదని తెలిపారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్ బురద రాజకీయాలు చేయటం మానుకోవాలని హితువు పలికారు. వరద బాధితులకి సాయం చేయటంలో ఎన్డీయే కార్యకర్తలు, నాయకులు వెనకడుగు వేయటం లేదన్నారు. కండ్రిక ప్రాంతంలో వరద బాధితుల సహయక చర్యలను దగ్గర వుండి పర్యవేక్షిస్తున్న టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి, పరుచూరి ప్రసాద్ నీ సూరవరపు నాగరాజును అభినందించారు. మరో రెండు రోజుల్లో సాధారణ పరిస్థితులు నెలకొంటాయన్నారు. మంగళవారం నుంచి బాధితులకి అవసరమైన దుస్తులు, దుప్పట్లు ఎమ్మెల్యే బొండా ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు పంపిణీ చేస్తారని తెలిపారు. బాధితులందరికీ సాయం అందే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. బోండా మాట్లాడుతూ విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో గత 8 రోజులుగా పర్యటిస్తూ బాధిత ప్రజల సమస్యలు తెలుసుకుంటు వారికి అండగా తెలుగుదేశం ప్రభుత్వం ఉందని ప్రతి ఒక్క వరద బాధితుడు ఇంటి వద్దకు నిరంతరం భోజనాలు పాలు వంటి నిత్యవసర వస్తువులు తీసుకొని వెళ్తూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చురుగ్గా పనిచేశారు. 64 డివిజన్ లో వరద బాధితులకు గత మూడు రోజులుగా భోజనాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఇటువంటి కార్యక్రమాలు నిత్యం ఎన్నో చేయడం ద్వారా ప్రజల మన్ననలు పొందుతున్నామని అన్నారు. ఇంకొక రెండు మూడు రోజులలో సెంట్రల్ నియోజకవర్గ ప్రజలు తిరిగి మంచి రోజులు చూస్తారని ఈ వరదల కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని గడిచిన వారం గతంలో మనం ఎన్నడు చూడనటువంటి రోజులని సీఎం చంద్రబాబు నాయుడు కూడా ఎనిమిది రోజులుగా సెంట్రల్ నియోజకవర్గంలోనే కాక విజయవాడ నగరంలో ఏదో ఒక మూలల పర్యటిస్తూ ప్రజల కష్టాలను తెలుసుకుంటూ వారికి అండగా నిలుస్తున్నారని మంత్రి నారా లోకేష్ ఇతర మంత్రులు ఎమ్మెల్యేలు నిత్యం విజయవాడలోనే ఉంటూ ప్రజలకు ఎంతో సేవ చేశారని బోండా ఉమా అన్నారు. కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న కండ్రిక మరలా మాములు స్థితికి వచ్చే వరకు విశ్రమించేది లేదు అని అన్నారు. పరుచూరి ప్రసాద్ మాట్లాడుతూ వరద వల్ల దెబ్బతిన్న కండ్రిక ప్రాంతంలో గత మూడు రోజులుగా బోజనాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పగానే ముందుకు వచ్చి సహకారం అందించిన విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్నికి, సాయి భావన రియల్ ఎస్టేట్ అధినేత అంజిబాబు, ఆర్ కే రియల్ ఎస్టేట్ అధినేత వేంకటేశ్వర రావు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో మేము తలపెట్టే కార్యక్రమాలకి కూడా ఇదే విధంగా సపోర్ట్ చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళ నాయకురాలు పలగాని భాగ్యలక్ష్మి, టిడిపి 64వ డివిజన్ అధ్యక్షుడు పరసా అశోక్, సూరవరపు నాగరాజు, అంజి బాబు పరుచూరి రాము పందిరి వాసుతో పాటు 64వ డివిజన్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగారెడ్డి అభివృద్ధి కోసం.. ప్రణాళికలు సిద్ధం చేయండి

- గత ప్రభుత్వంలో సంగారెడ్డి ఆభివృద్ధికి నోచుకోలేదు
- బిఆర్ఎస్ ప్రభుత్వంలో దోచుకుని దాచుకున్నారు..?
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**సంగారెడ్డి, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్):** గడిచిన బి అర్ ఎస్ ప్రభుత్వంలో దించుకున్నారు దాచుకున్నారు. తప్ప ఎక్కడ అభివృద్ధి లేదనీ రాష్ట వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు .సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో సంగారెడ్డి పట్టణ అభివృద్ధి పై మంత్రి దామోదర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి మున్సిపాలిటీని సిద్దిపేట, వరంగల్ పట్టణాలలా అభివృద్ధి చెందేలా ప్రణాళికల రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ అభివృద్ధిపై ఆర్ అండ్ బి మున్సిపల్ ఇరిగేషన్ విద్యుత్ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడారు. హైదరాబాద్ పట్టణానికి కూత వేటు దూరంలో హైద్రాబాద్ ఉన్న బాగ్యనాగరన్ని తలపించేలా అభివృద్ధి జరుగాలన్నారు.కానీ సంగారెడ్డి పట్టణం గత పది సంవత్సరాలలో అభివృద్ధిలో వెనుకబడి పోయిందన్నారు.సంగారెడ్డి పట్టణం,సిద్దిపేట, వరంగల్, సిరిసిల్ల పట్టణల్లా ఎందుకు అభివృద్ధి చెందలేదని అధికారులను ప్రశ్నించారు.పట్టణంలో బటర్ ఫ్లై లైట్లు పార్కులలో ఏర్పాటు, పట్టణ సుందరీకరణ, చెరువుల అభివృద్ధి, మినీ ట్యాంక్ బండ్ ల ఏర్పాటు తదితర అభివృద్ధి చెందేలా ప్రణాళికల రూపొందించాలన్నారుఆర్ అండ్ బి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారిపై బటర్ ఫ్లై, ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. వాటి నిర్వహణను మున్సిపల్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాల న్నారు. పట్టణంలో పచ్చదనం పెంపొందించడం కోసం మున్సిపల్ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. వర్షాలు భారీ వరదల వల్ల లోతట్టు ప్రాంతాలు మునిగిపోకుండా ఉండేందుకు నీటి పారుదల శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పట్టణం పరిధిలోని చెరువులో కుంటలు గుర్తించి వాటి ఎఫ్ టి ఎల్ లో అక్రమ నిర్మాణాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. వరద నీరు నిల్వ ఉండకుండా వెంటనే వెళ్ళిపోయేలా చెరువులు కుంటల్లో ఉన్న వరద కాలువలకు అవసరమైన పనులు చేపట్టి వరద కాలువలు, నాలాలు పూడిక తీత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తూముల నుండి నీరు పోయేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ జిల్లాలోని వివిధ శాఖల అధికారుల తో పాటు, సంగారెడ్డి మాజీ శాసన సభ్యులు జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ప్రతినిధులతో... 16వ ఆర్థిక సంఘం సమావేశం



**మేడిపల్లి, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులతో 16వ ఆర్థిక సంఘం చైర్మన్ డాక్టర్ అరవింద్ పణగారియా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ తరపున పలు అంశాలను మేయర్ అమర్ సింగ్ ఆర్థిక సంఘం దృష్టికి తీసుకెళ్లారు. మేయర్ అమర్ సింగ్ చేసిన విజ్ఞప్తులు మొదటగా యానిమల్ బర్త్ కంట్రోల్ కోసం తమ పట్టణ స్థానిక సంస్థ(యూఎల్బీ) నుంచి ఒక్కో దానికి దాదాపు రూ.1,600 ఖర్చు చేస్తున్నట్టు చెప్పారు. దీనికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. 2011 జనాభా లెక్కల ప్రకారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ జనాభా 55 వేలుగా ఉందని, అయితే, ఇప్పుడు జనాభా దాదాపు 1,25,000 పెరిగినట్టు అంచనా ఉందని తెలిపారు. జనాభా అంచనాకు తగ్గట్టుగా మున్సిపల్ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. యూఎల్బీ బడ్జెట్ నుంచి ప్రతి ఏడాది 10 శాతాన్ని గ్రీన్ బడ్జెట్‌గా కేటాయిస్తున్నట్లు చెప్పారు. దీనికి సైతం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని ప్రోత్సాహకం నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ స్థలాలు, పార్కులు అన్యాక్రాంతం కాకుండా జియోఫెన్సింగ్ చేయాలని కోరారు. ఇందుకు అవసరమైన సాంకేతికతను యూఎల్‌బీకి కేంద్రం అందించాలని, జియోఫెన్సింగ్ కోసం అయ్యే ఖర్చులో కొంత భాగాన్ని కేంద్ర ప్రభుత్వం భరించాలని విజ్ఞప్తి చేశారు. స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎస్ఎన్‌డీపీ)లో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రత్యేక నిధులు విడుదల చేయాలని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ ని కోరారు. ఇంటి పన్నులు అధికంగా విధించడం వల్ల సామాన్యులు ఇబ్బంది పడుతున్నందున, ఇంటి పన్నులను పునఃపరిశీలించి, తగ్గించాలని సీడీఎంఏ డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అమ్రపాలి మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో పాటు రాష్ట్రంలో వివిధ మున్సిపల్ కార్పొరేషన్ల నుంచి మేయర్లు మున్సిపల్ చైర్మన్లు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ చెరువుకు గండి.. నష్టపరిహారం ఇప్పించాలని వినతి



**రామడుగు, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రామడుగు మండలం షానగర్ గ్రామంలోని ఎల్లమ్మ చెరువు కట్టకు గండి పడి తెగడంతో అందులోని చేపలన్ని కొట్టుకుపోయి సుమారు పది లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ద్వారా అట్టి నష్టపరిహారం అందించాలని రామడుగు తహసిల్దార్ వెంకటలక్ష్మికి సోమవారం రామడుగు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాతల కాలం నుండి చేపలు పట్టుకుని జీవిస్తున్నామని మొన్నటి వర్షాలకు ఎల్లమ్మ చెరువు కట్ట తెగడంతో తాము రెండేళ్లుగా కొని పోసి పెంచుకున్న చేపలన్నీ వరదకు కొట్టుకు పోయాయని దింతో తమకు పది లక్షల రూపాయల పైనే నష్టం వాటిల్లిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్య పరిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు జిట్టవేణి రాజు, ఉపాధ్యక్షులు నీలం రవి, మామిడి నర్సయ్య, గుర్రం లక్ష్మీపతి, బసరవేని రాజయ్య తదితరులు ఉన్నారు.

## సింగరేణిలో వైరా ఎమ్మెల్యే పర్యటన



**కారేపల్లి, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** ఇటీవల అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వెంకటియా తండా లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాంకుడొత్ గోపాల్ ని పరామర్శించిన అనంతరం బస్వాపురం గ్రామంలో ఇటీవలే కరెంట్ షాక్ తో మరణించిన బానోత్ శ్రీను –శమినా కుటుంబ సభ్యులను పరామర్శించి గాదేపాడు గ్రామంలో మాజి ఎంపీటీసీ భూక్య జామ్లా సోని అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలుసుకొని పరామర్శించారు. అనంతరం కారేపల్లి లో మునిర్ పటేల్ ఇంట్లో తేనేటి విందులో పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



**శ్రీరంగపట్నం, సెప్టెంబరు 9 (నిఘా న్యూస్):** సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో బురద కాలువ, వరద ప్రాంత ముంపు ప్రాంతాల్లో పర్యటించి పునరావస కేంద్రాన్ని సందర్శించారు. శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన 31 మందికి పునరావాస కేంద్రంలో బస ఏర్పాటు చేసి వారికి ఆహారాన్ని అందజేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కురుస్తున్న కురుస్తున్న వర్షాల నేపథ్యంలో బురద కాలువ పొంగడంతో శ్రీరంగపట్నం గ్రామంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. విషయం తెలుసుకున్న కలెక్టర్ పి ప్రశాంతి తక్షణం సహాయక చర్యలు చేపట్టవలసిందిగా ఆర్డీవో కేవిఎల్ శివజ్యోతిని ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ కలిసి బయలుదేరి శ్రీరంగపట్నం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కేంద్రాన్ని పునరావాస కేంద్రాన్ని తనిఖీ చేశారు అక్కడ పునరావాసం పొందుతున్న నిర్వాసితులకు అందుతున్న భోజన సదుపాయాన్ని పరిశీలించి స్వయంగా వారికి వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ పునరావాస కేంద్రంలోని వారికి అన్ని విధాల సౌకర్యాలు కల్పించాలని, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి మందులు వైద్యులను అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ కేవిఎల్ శివ జ్యోతి తాహసిల్దార్ ఎస్.సుస్వాగతం, తదితరులు పాల్గొన్నారు.

# నేడు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి



**పాలకుర్తి, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలో వీర నారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు, భూమి కోసం,భుక్తి కోసం, దోపిడీ, పీడన నుంచి విముక్తి కోసం జరిగిన ఆనాటి సాయుధ రైతాంగ పోరాటంలో దొరల గడీలను గడగడలాడించింది. చాకలి (చిట్యాల) ఐలమ్మ 1895 సెప్టెంబర్ 26 న వరంగల్ జిల్లా రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది. పాలకుర్తి కి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం,చాకలి కులవృత్తే వారికి జీవనాధారం. ఆనాటి నిజాం సంస్థానంలో తెలంగాణ భాగంగా ఉండేది. 1940 లలో దొరలు, దేశ్ ముఖ్ లు, దేశ్ పాండేలు, భూస్వాములు, పెత్తందార్లు, నిజాం రాజుకు కప్పం కడుతూ గ్రామాలపై అధికారం చలాయించేవారు. ప్రజలను వివిధ రకాల పన్నుల పేరుతో పీడించడం,వెట్టి చాకిరి చేయించడం చేసేవారు. కుల వృత్తితో కుటుంబం గడవడం గగమనవడంతో వ్యవసాయం చేయాలని ఐలమ్మ భావించింది. పాలకుర్తికి పక్కనే ఉన్న మల్లంపల్లి దొర కుటుంబానికి చెందిన ఉత్తంరాజు జయప్రదాదేవి వద్ద 40 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుంది. విస్నూర్ దేశ్‌ముఖ్ రాపాక రామచంద్రారెడ్డికి అది సహించలేదు.ఆమెపై కక్ష పెంచుకున్నాడు. కౌలుకు తీసుకున్న భూమిలో కాపుకొచ్చిన పంటను కాజేయాలని పన్నాగం పన్నాడు.గూండాలను పురమాయించాడు. అప్పటికే ఐలమ్మ ఆంధ్ర మహాసభ సంఘంలో చేరింది. సంఘం అండతో గూండాలను తరిమికొట్టి తన పంటను కాపాడుకుంది. ఆ సమయంలో కొంగు నడుముకు చుట్టి కొడవలి చేతపట్టి సివంగి వోలె ఐలమ్మ గర్జించిందని చరిత్రకారులు చెబుతారు. ఆ తర్వాత కూడా విస్నూరుదొర ఐలమ్మపై బెదిరింపులకు దిగాడు. ఊరందరినీ ఏకం చేసి తిరగబడేలా చేస్తున్నందుకు. తుపాకీతో కాలుస్తానని ఆమెను బెదిరించాడు. ఆ బెదిరింపులకు ఐలమ్మ ఏమాత్రం బెదరలేదు. తనను చంపితే జనం తిరగబడతారని, భూములు పంచి గడీని కూలుస్తారని హెచ్చరించింది. ఐలమ్మ చూపిన పోరు దారిలో సాయుధ రైతాంగ పోరాటం విజయవంతమైంది.దొరలు గడీలు వదిలి పారిపోయారు.ఆ తర్వాత దొరల భూములను కమ్యూనిస్టులు ప్రజలకు పంచారు. దొరపై పోరాట క్రమంలో ఐలమ్మ ఓ కొడుకును పోగొట్టుకుంది. మరో ఇద్దరు కొడుకులు, భర్త జైలు పాలయ్యారు. నల్లగొండలోని జైలులో వారిని కలిసేందుకు ఐలమ్మ ఒంటరిగా 100 కిలోమీటర్లు కాలినడకన వెళ్లి వచ్చేది. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985 న అనారోగ్యంతో మరణించింది.పాలకుర్తిలో ఐలమ్మ స్మారక స్థూపం ఏర్పాటైంది. అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని ఉత్పత్తికులాల చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు. అందుకే ఆమె పోరాట స్ఫూర్తి చరిత్రలో నిలిచిపోయింది.



## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**మేడ్చల్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి సంధర్భంగా మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో కాళోజీ నారాయణ రావు చిత్ర పఠానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ కోసం, తెలంగాణ ప్రజల హక్కుల కోసం నిక్కచ్చిగా పోరాడిన మహా వ్యక్తి కాళోజీ నారాయణ రావు అని తెలిపారు. ప్రజల సమస్యలను తన సమస్యగా మరియు ప్రజల గొడవను తన గొడవగా తీసుకొని "నా గొడవ" పేరుతో కాళోజీ కలం నుంచి అద్భుతమైన రచనలు జాలు వారాయని తెలిపారు. తెలంగాణ భాష అణచివేతకి వ్యతిరేకంగా గళం, కలం ఎత్తినవారు కాళోజీ అని కొనియాడారు. ఆయన నిజాం పాలనకు వ్యతిరేకంగా ఏ మాత్రం సంకోచించకుండా పోరాడారని అన్నారు. కాళోజీ నారాయణ రావు తెలంగాణ ఉద్యమాలతో పాటు స్వాతంత్ర ఉద్యమాలలో కూడా చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. కాళోజి అనే మూడు అక్షరాలు తెలుగు సాహిత్య లోకాన్నే కాదు, యావత్ సమాజాన్ని ప్రభావితం చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగి రెడ్డి, కౌన్సిలర్లు జకట దేవరాజు, తుడుం గణేష్, మర్రి శ్రీనివాస్ రెడ్డి, జంగ హరికృష్ణ యాదవ్ ,కౌడె మహేష్, కో ఆప్షన్ మెంబర్ నవీన్ రెడ్డి, నాయకులు శ్రవణ కుమార్ గుప్తా, మల్లేష్ గౌడ్, మధుకర్ యాదవ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సీపీగా సీవీ ఆనంద్

### రెండవసారి బాధ్యతల స్వీకరణ



**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** హైదరాబాద్ సీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ సీపీగా ఆయన బాధ్యతలు చేపట్టడం రెండోసారి కావడం గమనార్హం. బాధ్యతల స్వీకరణ అనంతరం సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ ను మరింత మెరుగు పరుస్తామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది పోలీస్ డిపార్ట్మెంట్‌లో ఒక భాగమని పేర్కొన్నారు. ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉంటుందని, నేరస్తులతో గట్టిగా పోలీసింగ్ పని చేస్తుందన్నారు. వినాయక నిమజ్జనం అనేది హైదరాబాద్‌లో కీలకమని, నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి తాను ఇంకా ఫైల్ చూడలేదని సీవీ ఆనంద్ తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఒక్క సారి సమీక్ష నిర్వహిస్తానన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని విన్నానని సీవీ ఆనంద్ తెలిపారు. ట్రాఫిక్ సమస్యకు కూడా పరిష్కారం చూపుతామన్నారు. హత్యలు, అత్యాచారాలు లా అండ్ ఆర్డర్‌పై కఠినంగా వ్యవహరిస్తామని సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

## ప్రిన్స్ టన్ డిగ్రీ కళాశాలలో... సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ధర్నా



**రామంతాపూర్, సెప్టెంబర్ 9(నిఘా న్యూస్):** హైదరాబాద్ రామంతపూర్ ప్రిన్సిటన్ డిగ్రీ కళాశాల వద్ద తన సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదంటూ ఉదయ్ అనే విద్యార్థి కళాశాలలో ధర్నా చేశారు. విద్యార్థికి ఏబీవీపీ మద్దతు నిలిచింది.కళాశాల ఫీజు చెల్లించిన కూడా విద్యార్థికి సర్టిఫికెట్లు కళాశాల యాజమాన్యం ఇవ్వడం లేదని ఆరోపించారు. 2020లో డిగ్రీ బీకాన్ మొదటి సంవత్సరం జాయిన్ అయ్యి డిగ్రీ బీకామ్ పూర్తి చేసిన ఉదయ్, తన డిగ్రీ సర్టిఫికెట్లు ఇవ్వమని అడిగితే నెల రోజులుగా కళాశాల చుట్టూ తిప్పుతున్న యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది.

## గిరిజన గ్రామాలను ఆదుకోండి



**మాడుగల, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** వర్షాలు వల్ల మాడుగుల నియోజకవర్గంలో పలుచోట్ల సౌకర్యాలు లేక నిత్యవసర వస్తువులు లేక గిరిజనులు ఇబ్బంది పడుతున్నారని ఆ గ్రామాలను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న మాడుగుల మండల కార్యదర్శి ఈ నరసింహామూర్తి సోమవారం డిమాండ్ చేశారు.దేవరపల్లి చీడికాడ మాడుగుల మండలాల్లో పలు గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో నిత్యవసర వస్తువులు లేక ఇబ్బందిపడుతున్నామని తెలిపారు.

### బడంగ్ పేటలో ప్రభుత్వ స్థలాల అమ్మకం..!

# షాడో మేయర్

- 23నకిలీ దస్తావేజులు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు
- పేరుకే అధికారులు పెత్తనమంతా షాడో మేయర్ దే
- బీఎంసీ బీజేపీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి ఆరోపణలు




**బాలాపూర్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కోట్లాది రూపాయల భూములు, పార్కులు కబ్జాకు గురవుతున్నా అధికారులు తమకు ఏమి పట్టనట్లు ఉండడం విస్మయం కలిగిస్తుందని బీఎం సీ బీజేపీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి అన్నారు.

సోమవారం కార్పొరేషన్ మేయర్ డివిజన్‌లో జరిగిన భూ కబ్జాలపై ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతహాగా మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న 31 వ డివిజన్ మున్సిపల్ కాలనీ లో సర్వే నంబర్ 743, 746, 748, 749, 750 లలో ఉన్న ప్రభుత్వ భూమి లోని నాలుగు ఓపెన్ స్థలాలను అధికారుల కనుసన్నలలో షాడో మేయర్ 23 నకిలీ దస్తావేజులు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు.

ఈ విషయంపై కమీషనర్, మేయర్ కు వినతి పత్రాలు అందజేసినా సమాధానం దాటవేస్తున్నారని అన్నారు. కోట్లాది రూపాయల విలువచేసే భూముల కబ్జాలో షాడో మేయర్ వ్యవహారం నడిపారని, అనుమతులు మేయర్ ఇప్పించగా రిజిస్ట్రేషన్ల బై నంబర్లతో షాడో మేయర్ చేయించారని ఆరోపించారు. భూ కబ్జాకోరులు, అక్రమార్కులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. వారంలోగా ప్లాట్లుగా చేసిన భూములను అధికారులు స్వాదీనం చేసుకోకపోతే పెద్దఎత్తున ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నడికుడ యాదగిరి, నిమ్మల రవికాంత్, రాళ్ళగూడెం రామకృష్ణా రెడ్డి , శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వైసిపి నేతలకు... అండగా నిలిచిన

## అధికారులకు ముచ్చెమటలు

- ఏకపక్షంగా నిలిచిన అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి




**అనపర్తి, సెప్టెంబర్9 (నిఘా న్యూస్):** తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలో గత ప్రభుత్వం అధికారంలో ఉండగా నాయకుల అండదండలతో ఇష్టారాజ్యంగా ఏకపక్షంగా నిలిచిన అధికారులకు ఇప్పటి స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాడనే వార్త దావాలంలా వ్యాపిస్తుంది. గత ప్రభుత్వ కాలంలో నాయకుల అండ చూసుకొని ఇష్టారాజ్యంగా తెలుగుదేశం మరియు రామకృష్ణారెడ్డి అభిమానులపై రకరకాల కేసులు పెట్టి అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా నల్లమిల్లి రామకృష్ణారెడ్డిపై కూడా అక్రమ కేసు పెట్టి జైలుకు పంపించడం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అనపర్తి నియోజకవర్గం రాకుండా అధికారులు కార్యకర్తల్లా పనిచేసి అప్పటి అధికార పార్టీ మన్ననలు పొందాలని చూసారు. చివరకు పాత్రికేయులను కూడా రకరకాల ఇబ్బందులకు గురి చేసిన విషయం అందరికీ తెలిసిందే. అయితే అటువంటి ఇబ్బందులన్నీ దాటుకుని తనని తాను కాపాడు కోవడమే కాకుండా తన వారిని కూడా కాపాడుకుంటూ రక్షణగా నిలిచి ప్రజల మన్ననలు అందుకుని ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఘన విజయం సాధించిన విషయం కూడా అందరికీ తెలిసిందే అయితే అధికారులు ఎక్కడా ఎవ్వరు శాశ్వతం కాదనే విషయం మరిచి ప్రవర్తించ కూడదని ఇప్పుడిప్పుడే అధికారులకు అర్థమవుతుంది. ఎందుకంటే గత ప్రభుత్వంలో నాయకులకు అనుగుణంగా నడుచుకున్న వారికి సాధారణ పరిపాలనలో భాగంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఎక్కడా వారు పని చేయడానికి లేకుండా పోయిందని బాధ పడుతున్నారు. ఏది ఏమైనా విధులు మరచిన అధికారులు పరిస్థితి ఇలాగే ఉంటుందని మరొక్కసారి రుజువైంది. ఏ కాలానికి తగ్గ గొడుగు ఆ కాలంలో పట్టే కొంతమంది ఉద్యోగులు మాత్రం విజయాన్ని గ్రహించి కాళ్ల బేరానికి వెళ్లి కావాల్సిన చోట ట్రాన్స్ఫర్ అయ్యేలా తెచ్చుకోగా కొంతమంది మాత్రం గతిలేని పరిస్థితిలో ఎదురు చూస్తున్నారు.

### ఏలేరు పరివాహక ప్రజలకు...

## పునరావాస కేంద్రాలు సిద్ధం

### ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**గోకవరం, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** అధిక వర్షాలతో ఏలేరు నది నిండు కుండలా మారడంతో ఏలేరు నదిలో నీటిని విడుదల చేయడం జరిగింది. 8వ తేదీ ఆదివారం అర్థ రాత్రి వరకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు నీటి ఉధృతిని పర్యవేక్షించారు ఇర్రిపాక గ్రామంలోకి నీరు రాకుండా జెసిబి లతో గట్లు వేయించారు. తొమ్మిదో తేదీ ఉదయం జగ్గంపేట ఎమ్మార్వో, ఎంపీడీవో, సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్‌తో కలిసి అక్కడే ఉండి ఎప్పటికప్పుడు దిగువ ప్రాంతాల పరిస్థితి సమీక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నిన్నటి నుండి కిందకు ఏలేరు నది నుండి నీటిని వదలడం జరుగుతుందని 1500 క్యూసెక్కులతో ప్రారంభమైన అవుట్ ఫ్లో 20 వేల క్యూసెక్కులకు చేరుకునే అవకాశం ఉందని రిజర్వాయర్ ప్రమాదంలో పడే అవకాశం ఉన్నదని ఈరోజు మధ్యాహ్నంకి 20వేల క్యూసెక్కుల అవుట్ ఫ్లో నీటిని అధికంగా విడుదల చేయడం జరుగుతుందని దీనివల్ల ఏలేరు పరివాహక ప్రాంతాల్లో ఉన్న సోమవారం, కృష్ణవరం, ఎస్ తిమ్మాపురం, శృంగారాయుని పాలెం, రాజుపాలెం, రామకృష్ణాపురం, వీరవరం తదితర గ్రామాల ప్రజలు దిగు ప్రాంతంలో ఉన్న వారందరూ ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని ఏలేరు రిజర్వాయర్ సామర్థ్యాన్ని మించి ప్రవాహం వస్తుంది. కాబట్టి ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టాం పునరావాస కేంద్రాలను కూడా రెడీ చేస్తున్నామని హైస్కూల్ అని సిద్ధం చేశామ శబ్దం చేసామని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాగ్రత్తలు తీసుకొని ముందుగానే ముంపు ప్రాంతంలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రయత్నంలో ఉండాలని అధికారుల ఆదేశించాం అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.

## పనిచేసేది పారిశుద్ధ్యంలో డిసి పేరుతో వసూళ్లు..!

- పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తూ టౌన్ ప్లానింగ్ లో జోక్యం
- డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ అని చెప్పుకుంటూ ఇండ్ల యజమానుల వద్ద డబ్బులు దండుకుంటున్న వైనం
- సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న సానిటరీ సూపర్వైజర్ అవినీతి దందా



**అంబర్‌పేట, సెప్టెంబర్ 9(నిఘా న్యూస్):** జిహెచ్ఎంసిలో ఉద్యోగులకు ఏ విభాగాన్ని కేటాయిస్తే అక్కడే వారు విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందించాల్సి ఉంటుంది. అయితే కొంతమంది జిహెచ్ఎంసి ఉద్యోగులు తమకు కేటాయించిన విభాగాన్ని వదిలి పక్క విభాగంలో వేలు పెడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇదేవిధంగా జిహెచ్ఎంసి ముషీరాబాద్ సర్కిల్-15లోని పారిశుద్ధ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఓ క్షేత్రస్థాయి అధికారి టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో జోక్యం చేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.సర్కిల్ పరిధిలోని పారిశుద్ధ్య విభాగంలో సానిటరీ సూపర్ వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న గోవర్ధన్ యాదవ్ అదే సర్కిల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో నిబంధనలకు విరుద్ధంగా జోక్యం చేసుకుంటున్నట్లు తెలిసింది. సర్కిల్ పరిధిలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాల్సిన సదరు అధికారి తాను డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ ను అని చెప్పుకుంటూ కొత్తగా ఇండ్లు, అపార్టుమెంట్లు నిర్మిస్తున్న యజమానులు, బిల్డర్ల నుండి భారీగా దండుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భవన యజమానులు, బిల్డర్ల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న సర్కిల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది అతనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇదే విషయమై టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఒకరూ 'ముషీరాబాద్ లో నేను డిప్యూటీ కమిషనర్ నని వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తిని గుర్తుపడతారా, దయచేసి నాకు చెప్పగలరు అంటూ సోమవారం సామాజిక మాధ్యమాల్లో ఓ పోస్ట్ ను పెట్టాడు. కొత్తగా కడుతున్న భవనం వద్దకు వెళ్లిన ఎస్ఎస్ గోవర్ధన్ యాదవ్ కు సంబంధించిన ఫోటోను సిసి కెమెరా ఫుటేజీల ఆధారంగా సంపాదించి సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేశాడు. గతంలోనూ ఎస్ఎస్ గోవర్ధన్ యాదవ్ సర్కిల్ పరిధిలోని జవాన్ల వద్ద డబ్బులు డిమాండ్ చేయడంతో గొడవ జరిగినట్లు తెలిసింది. తనకు నెలకు మామూళ్లు ఇవ్వాలంటూ ఎస్ ఎస్ డిమాండ్ చేయడంతో అతనిపై జవాన్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.ఈ అవినీతి దందా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుండడంతో సదరు ఎస్ఎస్ పై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## జనాభా ప్రకారం స్థానిక సంస్థలకు గ్రాంట్ ఇవ్వాలి

### తెలంగాణ సర్పంచుల ఫోరం మాజీ అధికార ప్రతినిధి సురేందర్



**మేడ్చల్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం పంచాయతి రాజ్ కమిషనర్, కమిషనర్ చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులతో ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, సభ్యులకు ప్రజా భవన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ పాల్గొని స్థానిక సంస్థలకు గతంలో కాకుండా ఇప్పుడుజనాభా లెక్కల ప్రకారం ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ ఇవ్వాలని రాష్ట్ర కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్రంలో నగరాలకు ఆనుకొని ఉన్న మేజర్ గ్రామ పంచాయతీలు పూర్తిస్థాయిలో నిధులు అందిస్తే వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని స్థానిక సంస్థలకు స్థానికంగా వచ్చే ఆదాయం కూడా వాటికి చెందే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని కమిషన్ ముందుకు తీసుకెళ్లినట్టు తెలిపారు.గ్రామంలో విద్యుత్ చార్జీలు గ్రామపంచాయతీలకు పెను భారంగా మారాయని సోలార్ వ్యవస్థను తీసుకొచ్చినట్లయితే గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తగ్గుతుందని అన్నారు. ఈ సమావేశంలో కె.రామకృష్ణారావు (స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆఫ్ గవర్నమెంట్ ఫైనాన్స్ కమిషన్), లోకేష్ కుమార్ ఐఏఎస్ సెక్రటరీ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ అనిత రామచంద్రన్ ఐఏఎస్ కమిషనర్ పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి



**దమ్మపేట, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** దమ్మపేట మండలం, పెద్ద గొల్లగూడెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. అదే గ్రామానికి చెందిన మారుతి వీరబాబు (58) ప్రమాదవశాస్తూ చింతల చెరువులో పడి ప్రాణాలు కోల్పోయాడు. గ్రామస్తుల కథనం మేరకు, చింతల చెరువులో చేపల వేటకు వెళ్ళగా ప్రమాదవశాస్తూ ఈ ఘటన చోటు చేసుకున్నట్లు భావిస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టినప్పటికీ, అప్పటికే అతను మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు .






Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com